RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

₹ : 5

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

www.facebook.com / christavanaadu

www.christavanaadu.weebly.com

CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY
REGD. NEWS PAPER

POST BOX NO. : 2, OLD DAIRY FARM POST,
ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040.
A .P, INDIA. Call : 9346960601, 9490866640.
christavanaadu@gmail.com & christavanaadu1@yahoo.co.in

సంపుటి : 10 సంచిక : 5
ఎడిటర్ : వై.కనకరాజు
2015 అక్టోబర్ 16-31
పేజీలు : 8

PUBLISHED FROM
VISAKHAPATNAM

రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★


మర్మగర్భ వివరణలు.. అనేక ప్రశ్నలకు.. సందేహాలకు
సమాధానాలు ఒకే చోట

'క్రైస్తవనాడు'

## సంచలనం!

ఆర్టికల్స్‌లో..!

చదవండి! అనేకులతో పంచుకోండి!!
పేపరుమరింత విస్తరించేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో
గుర్తు చేసుకోవాలని కోరుతున్నాం.
- ఎడిటర్



ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును. ★

దైవత్వాన్ని గూర్చి లోకాన అనేక తర్క వితర్కాలను మనం వింటుంటాం. దేవుని ఉనికిని గూర్చి ఒక్కొక్కరు ఒకోలా చెబుతుంటారు. ఎవరి సిద్ధాంతాలను వారు ఆచరిస్తూ వాటిని అనేకులకు బోధిస్తుంటారు. ఎవరేమి బోధించినా... అత్యధిక శాతం వారు మాత్రం తమ పాపాలు పోవాలంటే దేవునికి బలి ఇవ్వాలనే నమ్మిక గలవారిగానే కనబడ్డారు. తమ తమ స్తోమతలను బట్టి పక్షులనుండి జంతువుల వరకు అనేకరకాల జీవులను బలియిస్తుంటారు. ఆయా బలుల ద్వారా అప్పటి వరకు తాము చేసిన పాపాలు తుడిచి పెట్టుకుపోతాయనే నమ్ముతారు. దీన్ని గూర్చి లోకంలో గల అనేక గ్రంథాల్లో వ్రాయబడినట్లును చూడగలం. చరిత్రలోను బలులను గూర్చి చదవగలం. క్రైస్తవులు దేవుని గ్రంథంగా నమ్మే బైబిల్లోను బలులను గూర్చి వ్రాయబడింది. యేసుక్రీస్తుకు ముందున్న తరమువారు తమ పాపాలను పోగొట్టుకొనేందుకు దేవునికి బలులు అర్పించినట్లు బైబిల్లోను చూడగలం. కొన్ని లేఖనాల భావము సంపూర్ణంగా గ్రహిస్తే దేవుని ఉద్దేశ్యం అర్థమై ఎవరికైనా ఆశ్చర్యం కల్గిస్తుంది. లేఖనాలను గ్రహించే క్రైస్తవులు సంభ్రమాశ్చర్యాల్లో మునిగిపోతారన్నది నిర్వివాదాంశం.

2

MAHAA NEWS
ఎదుగుదలకు రెండే మెట్లు.. ప్రశ్నించడం, తెలుసుకోవడం
- మహా టి.వి.



ఎంతమంది తనకి సేవకులు తనకి సేవచేస్తున్నారన్నదానిపై గాక, తానెంతమందికి సేవచేస్తున్నాన్నదానిపై ఓ వ్యక్తి గొప్పతనం ఆధారపడి ఉంటుంది.
- డా.జాన్ వెస్లీ, రాజమండ్రి.



మంచి మిత్రులు దొరకడం దేవుడిచ్చిన వరం
- జగపతిబాబు
(కథానాయకుడు చిత్రంలో)

ప్రార్థించండి! పాల్గొనండి!! దైవ దీవెనలు పొందండి!!!

యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)
1-9-52/ఇ/3, రాంనగర్, హైదరాబాద్ - 500 020.

యు.పి.ఎఫ్.
ఆదివారపు సాయంకాల ఆరాధన
ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్, హైదరాబాద్‌లో జరుగును.



జాయ్ చెరియన్
యు.పి.ఎఫ్.ఫౌండర్ & ప్రెసిడెంట్

సమయము :
సా॥ 5గం॥ల నుండి
8.30 ని॥ల వరకు

అందరికి ఆహ్వానము

వివరములకు :
040-27624030

అన్ని వాహనములకు పార్కింగ్ సౌకర్యము కలదు. బస్ & రైలు (ఎమ్.ఎమ్.టి.ఎస్) సౌకర్యము కలదు.
బస్ నెం. 86,86కె, 86జె కోఠి మరియు సికింద్రాబాద్ నుండి కలవు.



ప్రొఫెసర్ పి.శామ్ కుమార్
డైరెక్టర్ ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి,
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.

స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి.లో


వాక్యాన్వేషణ
కార్యక్రమాన్ని చూడండి!

నిరీక్షణ టి.వి.లో
ప్రతిరోజు మధ్యాహ్నం
1:30 ని॥ లకు

వివరములకు : 9 666 444 222

ఆంధ్రప్రదేశ్ NORTH EAST WEST SOUTH తెలంగాణ

# అమరావతి కలిపింది ఇద్దరినీ...!


నవ్యాంధ్రకు రాజధాని 'అమరావతి' శంఖుస్థాపన కార్యక్రమం ప్రధాని నరేంద్రమోది చేతులమీదుగా అతిరథ మహారథుల మధ్య జరిగింది. రాజధాని పుణ్యమా అని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య కాస్త సఖ్యత కుదిరినట్లే కనిపిస్తోంది. తెలంగాణ సియం కెసియార్ పేరు అమరావతి శిలాఫలకంపై ఉండడం కొందర్లో వివాదానికి తావిచ్చినా తెలుగువారి ఐక్యతకు అదెంతో శభపరిణామాలను తెస్తుందన్నది విశ్లేషకుల అభిప్రాయం. అందుకు తగ్గట్లే తెలంగాణ సియం కెసియార్ స్పందనా నాడక్కడ కనిపించింది. భవిష్యత్తులో ఈ ఇద్దరు చంద్రుల కలయిక మరింత మేలుకరంగా ఇరు రాష్ట్రాలకు పరిణమించాలని కోరుతున్నవారు రెండు రాష్ట్రాల్లో ఎక్కువగానే ఉన్నారు. అది నెరవేరాలన్నదే క్రైస్తవుల ప్రార్థనకూడా. ఏం జరగనుందో చూడాల్సిందే!

**లోకోక్తి :** నిజమైన వీరుడంటే యుద్ధంలో గెలిచిన వాడు కాదు, పేదల కోసం, నిస్సహాయుల కోసం పోరాడేవాడే.

**లోకోక్తులు :**
➤ ప్రతి ఒక్కరిని నమ్మడం ఎంత పొరపాటో ఏ ఒక్కరినీ నమ్మకపోవటమూ అంతే పొరపాటు. - బట్లర్.
➤ క్షమించడం మంచిపని మరచిపోవడం ఉత్తమమైన పని. - బ్రౌనింగ్.
➤ మానవ జాతికి ఉత్తమోత్తమ ఉపాధ్యాయులెవరంటే మహనీయుల జీవిత చరిత్రలే. -ఫౌలర్

'క్రైస్తవనాడు' పేపర్లు మీరు మిస్సయ్యారా? అయితే ఈ వెబ్‌సైట్ ను దర్శించండి. www.christavanaadu.weebly.com

**టిప్ :** తేనె ఎక్కువ రోజులు నిల్వ ఉండాలంటే డబ్బాలో నాలుగు బియ్యం గింజలు వేస్తే సరిపోతుంది.

మెదక్ జిల్లా సదాశివపేట లో అతి పెద్ద ఫ్యామిలీ వస్త్ర ప్రపంచం!

సౌత్ ఇండియన్
షాపింగ్ మాల్
ఫ్యామిలీ షాపి




డిస్కౌంట్ ధరలతో...!
పిల్లలు నుంచి పెద్దలు వరకు అందరికి
అవసరమయ్యే అన్ని రకముల వస్త్రాలు
లభించే ఒకే చోటు!

బస్టాండ్ వెనుక, సదాశివపేట, మెదక్ జిల్లా,
తెలంగాణ రాష్ట్రం.

బిషప్ ఎం.ఎ.పాల్ గారు & విశాఖపట్నం పాస్టర్స్ ఫెలోషిప్స్
ఆధ్వర్యంలో

తేది
20 డిసెంబర్
2015

బీచ్ క్రిస్మస్


స్థలం
ఆర్‌కె బీచ్
విశాఖపట్నం.

నిర్వహించువారు : క్రిస్టియన్ మైనార్టి జాయింట్ యాక్టివ్ కమిటి
వివరములకు : 9390790363

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

(మొదటి పేజీ తరువాయి )

ఎందుకంటే క్రైస్తవుల్లో అనేకులు లేఖన మర్మాలు అర్థంకానివారిగానే ఉండుట చూడగలం. దానిక్కారణం... మూస బోధలే! ఆయా బోధకులకు అలవాటు పడి లేఖనాలను సంపూర్ణంగా గ్రహించేందుకు వారు లేఖనాలను పరిశోధించక పోవుటయే! అందుకు తగిన వివరణ ఈ శీర్షికకు అంతగా అవసరం లేదని భావిస్తూ 'దేవుని గొర్రెపిల్ల'ను గూర్చి తెలుసుకుంటూ ముందుకు సాగుదామా మరి!




బైబిల్లో మన ప్రభువైన యేసుక్రీస్తుని గూర్చి 'దేవుని గొర్రెపిల్ల' అని వ్రాయబడిన లేఖనాన్ని పైన మీరు చదివారు. దేవునికి గొర్రె పిల్ల అవసరమా? లేక దేవునికి గొర్రెపిల్ల ఉందా? ఉంటే ఎందుకుంది? దాంతో దేవుడేమి చేయదలచుకున్నారు? యిత్యాది ప్రశ్నలనేకం ఉదయించక మానవు. ఆయా ప్రశ్నలకు సమాధానము బైబిలు ప్రకారం తెల్సుకొంటుంటే... మానవులను తమ పాపాలనుండి విముక్తుల్ని చేయుటకు, వారి మరణాంతరం తనయొద్దకు వారిని తిరిగి చేర్చుకొనుటకు దేవుడింత ప్రణాళికను ఏర్పరచారాయని ఆశ్చర్యపోవుట ఖాయం. అందువల్ల అది తెలుసుకున్న వారెవరైనా హృదయ పూర్వకంగా దేవునికి చేతులు జోడించక మానరు.

క్రీస్తుకు పూర్వము దేవుడు ఏర్పరచుకొన్న జనాంగం ఇశ్రాయేలీయులు. వారిలో ప్రవక్తలనేర్పరిచి వారిద్వారా కొన్ని విధులను కట్టడలను ఇశ్రాయేలీయులకు దేవుడిచ్చారని బైబిలు చెబుతుంది. అందులో భాగమే బలి ఇచ్చుటన్నది. నిజంగా దేవుడు బలికోర్తాడా? అంటే కోరలేదనే చెప్పాలి. కాని మనుష్యుల కొరకు అనగా వారి పాపాలను పరిహరించుట కొరకు వారిచే ఆచరింపజేయుటకు ప్రవక్తలచే చెప్పబడిందే బలి. అది భవిష్యత్తులో ఏర్పాటు చేసి అమలుపర్చనైయున్న క్రీస్తు శిలువ మరణానికి సాదృశ్యం! అందువలనే యేసుక్రీస్తును గూర్చి బైబిల్లో 'దేవుని గొర్రిపిల్ల' అని వ్రాయబడింది. దేవుడు మనుష్యుల పాప ప్రాయశ్చిత్తార్థం ఏర్పాటు చేసుకొన్న బలిపశువే యేసు. అనగా 'దేవుని గొర్రెపిల్ల' యేసు అని లేఖనాలు చెప్పుటను 'గ్రహించుట' చాలా అవసరం. దేవుడు తన బిడ్డలమైన మనందరి పాపాల ప్రాయశ్చిత్తం కొరకు మనపై తన కృపను వెల్లడి చేసేందుకు ఏర్పరిచిందే యేసు శిలువ మరణం. మనల్ని శిక్షించి మన పాపాల్ని యేసు మీద వేసి ఆయన్ని శిలువ కప్పగించెనని లేఖనాలు బయల్పరుస్తున్నాయి. తద్వారా మన హృదయాలు ఎంతో సంతోషిస్తూ దేవుని ప్రతిదినం మహిమపరచ బద్ధులమై యున్నాము. మన నిమిత్తం అంతటి శిక్షను భరించుటకు యేసు తన్నుతాను శిలువకు అప్పగించుకొన్న విధానమూ ఎంతో కీర్తించదగినదిగా, స్తోత్రార్హమైనదిగా ఉన్నది. అందుకు తండ్రియైన దేవునికి, యేసుక్రీస్తుకి స్తోత్రములు. ఎందుకు దేవునికి, యేసుకీ మనపై అంత ప్రేమ? అని ఎవరైనా ఆలోచిస్తే... దేవుడు యేసుకే గాక మనందరికీ కూడా తండ్రియైన దేవుడు. కాబట్టి దైవాంశతో మానవునిగా లోకాన జన్మించి మనవలే శ్రమ పడిన యేసు దైవమానవుడు. మనకోసం ఎవరైనా ఏదైనా త్యాగం చేయగలరేమోగాని తమ ప్రాణాన్ని ధారబోయలేరన్నది ఎంతైనా నమ్మదగింది! అందుకు భిన్నంగా యేసు తన సహోదరులమైన మనకోసం తన ప్రాణం పెట్టారు.ఆయన తన శిష్యులకూ అదే వరవడి నేర్పారు.

ఆ శిష్యులు కూడా తమ బ్రతుకు కాలంలో దేవుడు తమచే వ్రాయించిన రచనల్లో అదే వ్రాసారు. తమ బ్రతుకుల్లో అదే చేసి చూపారు. ఆయా రచనల సంకలనంతో సంపూర్ణమైన దైవ గ్రంథంగా బైబిలు ప్రతీ క్రైస్తవ కుటుంబాలచే కొనియాడబడుతుంది. కోట్లాదిమంది క్రైస్తవులచే బైబిలు ప్రతిదినం బోధించ బడుతుంది. ప్రపంచంలో అత్యధికంగా ముద్రించ బడుతుంది. అత్యధికంగా అమ్మబడుతున్న పుస్తకాల్లో అగ్రతాంబూలం అందుకొంటుంది. ఇది నిత్యసత్యం. విశ్వవ్యాప్తంగా ఎందరో కక్షచేత, మిషచేత కూడా బైబిలును చదువుతున్నారు. ఏదైతేనేం అట్టివారి చేత కూడా చదివింపజేసుకుంటూ వారిచే తనకు వ్యతిరేకంగా అనేక పుస్తకాలను వ్రాయించుకుంటున్న బైబిలు గొప్పతనాన్ని ఏమని వర్ణించగలం, ఎంతని వర్ణించగలం. అందుకు 'దేవునికి స్తోత్రము'. అట్టి గొప్పగ్రంథము బైబిలును కలిగియుండుట, తద్వారా దేవుని ఎరుగుట, క్రైస్తవులకున్న గొప్ప భాగ్యమనుట ఎంతమాత్రమూ అతిశయోక్తి కాదు. అట్టి గ్రంధాన్ని ధ్యానిస్తూ తామెరిగింది ఎరుగని అనేకులకు రాతల ద్వారా నోటిద్వారా బోధిస్తున్న క్రైస్తవులెంత ధన్యులో గదా! బైబిల్లోనున్న గొప్ప సంగతేంటంటే ఎవర్నీ మతం మారమని చెప్పదు. మతం మార్చేవారిని, మారినవారిని కూడా ద్వేషిస్తుంది. నరకాగ్నికి అట్టివారు పాత్రులంటుంది.

'దేవుని గొర్రెపిల్ల' అని బైబిల్లో చెప్పబడిన యేసుక్రీస్తుని గూర్చి కొన్ని లేఖన భాగాలను వరుసగా చదవండి.. గ్రహించండి. మీకు సమ్మతమైతే అనేకులకు తెలియపర్చండి. ఏ సందేహమైనా ఉంటే తప్పక సంప్రదించండి. 'దేవుని గొర్రెపిల్ల' అని వ్రాయబడిన లేఖనాన్నిపైన మీరు చదివారు. ఆ గొర్రెపిల్ల ఎలాంటి కార్యం మన కొరకు చేయనైయుందో కూడా ఆ లేఖన భాగంలోనే చూచారు. ఇక మన పాపాల్ని తానే విధంగా తీసివేసి మనల్ని పరిశుద్ధులుగా మార్చి దేవుని ఎదుట నిలబెడుతుందో కూడా లేఖనాలను బట్టియే గ్రహించుదాం.

యేసుక్రీస్తు శిలువ వేయబడకముందు నాటి పాలకుల ఎదుటకు తేబడ్డారు. అప్పటికే ఆయనెంతో ప్రసిద్ధి చెందిన వారైనా తనను గూర్చి పూర్వమే వ్రాయబడిన లేఖనాన్ని నెరవేర్చుటకు మౌనంగా ఉన్నారు. క్రీస్తు పుట్టుకకు సుమారు 750 సంవత్సరాలకు పూర్వమే యెషయా అను ప్రవక్తచే దేవుడు పలికించిన లేఖనం చదవండి.

**అతడు దౌర్జన్యము నొందెను. బాధింపబడినను అతడు నోరు తెరవలేదు. వధకు తేబడు గొర్రెపిల్లయు బొచ్చు కత్తిరించువాని యెదుట గొర్రెయు మౌనముగా నుండునట్లు అతడు నోరు తెరవలేదు.** ★

**అన్యాయపు తీర్పు నొందినవాడై అతడు కొనిపోబడెను. అతడు నా జనుల యతిక్రమమును బట్టి మొత్తబడెను గదా. సజీవుల భూమిలోనుండి అతడు కొట్టివేయబడెను. అయినను అతని తరమువారిలో ఈ సంగతి ఆలోచించిన వారెవరు?** ★

ప్రియమైన వారలారా! పై లేఖనం ఆసాంతం చదివారుగా! ఒక వ్యక్తిని గూర్చి అతడు పుట్టకపూర్వమే వ్రాయబడుట, పుట్టిన తర్వాత అతని జీవితంలో అవి నెరవేరుటన్నది కేవలం భూమిపై జీవించిన వారిలో ఒక యేసుక్రీస్తు వారి విషయంలోనే చూడగలం. ఇది మానవ చరిత్రలో ఓ అపూర్వ సంఘటన. పరిశీలిస్తూ పరిశోధిస్తున్న వారికెంతో ఆశ్చర్యం కల్గిస్తుందనుటలో అతిశయోక్తి ఏ మాత్రము లేదు. పైన లేఖనంలో చివర్లో వ్రాయబడినట్లు ఆలోచించువారు ఆ తరంలో ఎవరున్నారో లేదో తెలియదుగాని నేటి తరంలోనైనా యేసు చరిత్ర చదివి ఆలోచించువారు ఎందరుంటారు? అందరూ ఉండాలన్నదే మా ఆకాంక్ష. ఎందరివో చరిత్రలు వ్రాయబడ్డాయి. మరెందరివో రాస్తూనే ఉంటారు. వాటిలో ఎన్నో చదువుతూనే ఉంటున్నారు. ఆ విధంగానైనా మీరొక సారి యేసుని గూర్చి చదివి ఆలోచించాలని వేడుతున్నాం. ఆయనను గూర్చి వ్రాయబడినవి ఇలా ఎన్నో ఉన్నాయి. వాటిలో కొన్ని చదవాలని కోరుతున్నాను.

**నిశ్చయము అతడు అన్యాయమేమియు చేయలేదు. అతని నోట ఏ కపటమును లేదు. అతని నలుగగొట్టుటకు యెహోవాకు ఇష్టమాయెను.... అతడు తన్నుతానే అపరాధ పరిహారార్థబలి చేయగా అతనికి సంతానము కలుగును.... యెహోవా (తండ్రియైన దేవుని) ఉద్దేశము అతనివలన సఫలమగును. అతడు తనకు కలిగిన వేదనను చూచి తృప్తి నొందును. నీతిమంతుడైన నా సేవకుడు (దేవుని సేవకుడైన యేసు) జనుల దోషములను భరించి తనకున్న అనుభవజ్ఞానముచేత అనేకులను నిర్దోషులుగా చేయును. ఏలయనగా మరణము నొందినట్లు అతడు తన ప్రాణమును ధారపోసెను.... అనేకుల పాపమును భరించుచు తిరుగుబాటు చేసినవారిని గూర్చి విజ్ఞాపనము చేసెను.** ★

యేసుక్రీస్తుని గూర్చి, ఆయన మానవులయెడల చేసిన బలినిగూర్చి వ్రాసినవి ఎంతో ఆశ్చర్యంగాను ఆలోచించే విధంగాను కన్పడతాయి. పై లేఖనభాగంలో మరణము పొందునట్లు తన ప్రాణము ధారపోసెను అని వ్రాయబడింది. బైబిల్లో 'రక్తము దేహమునకు ప్రాణము' అని చెప్పబడింది. అందునుబట్టి యేసు తన ప్రాణం పెట్టారంటే తన రక్తం చిందించారని లేఖనాల్లోగల మర్మాన్ని ఎరగాలి. ఆయన 'గొర్రెపిల్ల' అని వర్ణింపబడుటను బట్టి బైబిల్లో అనేకులను గూర్చి కూడా గొర్రెలనే వ్రాయబడింది. మనతో సమానుడై మన కష్టసుఖాలనెరిగి, గొర్రెలమని వర్ణించబడిన మన పాపాలకు ప్రాయశ్చిత్తం చేయుటకు 'దేవుని గొర్రెపిల్ల'గా వచ్చిన యేసుక్రీస్తు చరిత్ర అత్యంత ప్రాముఖ్యమైనది. కాబట్టే చరిత్రనే (కాలాన్నే) తన పేరున క్రీస్తుపూర్వం, క్రీస్తుశకంగా విభజించుకున్నట్లు చూస్తున్నాం. అట్టి ధన్యత ఎందరికొస్తుంది. ఆలోచించండి! ఎవ్వరికీ రాదు!! శకపురుషునిగా ఒక్కర్నే కొలమానంగా తీసుకోగలం. అనేకుల్ని తీసుకొనుట అసాధ్యం?! ఎమంటారు.

**రక్తము చిందింపకుండ పాపక్షమాపణ కలుగదనియు సామాన్యముగా చెప్పవచ్చును.** ★

బైబిలునందుగల పై లేఖనాన్ని యేసు తన శరీరమందు శిలువపై నెరవేర్చి సకలమానవులకొరకు ప్రాయశ్చిత్తం చేసారు. ఉచితంగా అనుగ్రహింపబడిన రక్షణను పొందకపోవుట న్యాయం కాదు.

**ఆయనే (యేసుక్రీస్తు) మన పాపములకు శాంతికరమైయున్నాడు. మన పాపములకు మాత్రమే కాదు సర్వలోకమునకు శాంతికరమైయున్నాడు** ★

**యేసుక్రీస్తు యొక్క శరీరము ఒక్కసారియే అర్పింపబడుట చేత ఆ చిత్తమునుబట్టి మనము పరిశుద్ధపరచబడియున్నాము.** ★

అందరూ రక్షణ పొందాలనుట 'దేవునికిష్టం'. అట్టి 'దేవునికి స్తోత్రము'.

## ...ఇవా దేవుని సేవలు?!

**● చర్చి కడిగితే సేవ? ● చర్చిలో కుర్చీలు, చాపలు వేస్తే సేవ?**

**● వాల్‌పోస్టర్లు అంటిస్తే సేవ? ● మీటింగుల పాంప్లెట్స్ పంచడం సేవ?**

ఇలా సేవంటూ లేఖనాల్లో అవగాహనలేని వారిని, అమాయకుల్ని, యవ్వనస్థులైన స్త్రీలను, యువతను వాడుకొంటూ తమ పబ్బం గడుపుకుంటున్న పాస్టర్లు ఉండుట దౌర్భాగ్యం. పాస్టర్ల కుటుంబాల్లో పిల్లలు, స్త్రీలు, యవ్వనస్థులు మాత్రం ఆ సేవలు(?) చేయరు! వారికి ఆ సేవల ద్వారా లభించే ఫలితం అక్కర్లేదా అని ఆ యా సంఘటనలను, తద్వారా వీధుల్లో జరిగే చర్చలను చూస్తున్న, వింటున్న అనేకమంది బాధపడుతున్నారు. ఆ పాస్టర్లు చేస్తుంది లేఖనానుకూలమా అని ప్రశ్నిస్తున్నారు. దీనికి అటువంటి పాస్టర్లేం చెబుతారో మరి! - బ్రదర్ వైకెయార్

క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమపరుస్తున్నప్పుడు మనలో కొందరిలా ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇందుకు భిన్నంగా చాలామంది ఇతరుల గ్రంథాలు, విశ్వాసుల జోలికెళ్తూ వివాదాలకు కారణమౌతున్నారన్నది వింటున్నాం. ఇది లేఖన వ్యతిరేకమన్నది బైబిల్లో పట్టున్నవారిమాట. లోపల పేజీల్లో బైబిలుకు సంబంధించిన అనేక వివరణలు ఇస్తూ విశ్వాసులను కాపర్లను బలపరుస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. అందెట్టి సందేహాలు, ప్రశ్నలున్నా కార్యాలయానికి ఉత్తరం వ్రాయండి. మీరు వ్రాసిందాన్నిబట్టి మరింత వివరణ తదుపరి పేపర్లలో ఇస్తాం.

-ఎడిటర్

'క్రైస్తవనాడు' పేపరు 'సంచలనం' ఆర్టికల్స్‌తోబాటు గత సంవత్సరాల నుంచి విశాఖ కేంద్రంగా వెలువడిన 'క్రైస్తవనాడు' పేపర్లలో గల 'సంచలనాత్మక' బైబిలు వివరణలున్న ఆర్టికల్స్‌ను కలుపుతూ ఓ ప్రత్యేక 'క్రైస్తవనాడు' విడుదలవబోతోంది! అతి తర్వలోనే అది విడుదలయ్యేట్లు మీ మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోగలరని మనవి. సంచలనాత్మక వివరణలన్నీ సత్యానుకూలంగానే ఉంటూ దుర్భోధకుల నోళ్లు మూయిస్తాయి.. తిరిగి ప్రశ్నించలేని విధంగా ఆ వివరణలు ఉంటాయి. అందుకు మునుపటి 'క్రైస్తవనాడు'ల్లోని రచనలే సాక్ష్యాలు. దుర్భోధకులు ఎంతటివారైనా వారు దేవుని యెదుట అనగా వాక్యం యెదుట తమ్మును తాము తగ్గించుకొంటారన్న ఆశ కలిగిన పాఠకుల మాటలే మాకోబలం


– ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు.

## 'క్రైస్తవనాడు' (ఎ.పి.) ప్రధాన కార్యాలయం అడ్రస్సు మారింది. పాఠకులు గమనించగలరు!

తండ్రియైన దేవుని ప్రేమ, మన ప్రభువైన యేసుక్రీస్తు కృప, పరిశుద్ధాత్ముని అన్యోన్య సహవాసంతో 'క్రైస్తవనాడు' ప్రారంభించబడినప్పటినుండి 10వ, సంవత్సరంలో ప్రవేశించిన ఇప్పటివరకు మనుష్యుల దయను కూడా పొందుతూనే ఉంది. ఇకపై కూడా అట్టి విధంగానే 'క్రైస్తవనాడు' ముమ్ముందుకు సాగేందుకు పాఠకులైన మీ ప్రార్థనా సహకారాలూ ఎంతో అవసరం. 'క్రైస్తవనాడు' ప్రారంభించబడిన క్రీ.శ. 2006వ, సంవత్సరం నుంచి ఇప్పటివరకు అద్దెకున్న 6 అడ్రస్సులనుంచి మీకు అందించబడింది. ఇప్పటినుంచి ఈ క్రింది ఇవ్వబడిన 7వ, అడ్రస్సునుంచి ఇకపై మీకందించబడుతుంది. ఇదికూడా అద్దెకున్నదే. పాఠకులు గమనించి ఎప్పటివలె సహకరించగలరని మరోసారి కోరుతున్నాం. అడ్రస్సు : 13-410/1/2, అంబేద్కర్ నగర్, ఆరిలోవ, విశాఖపట్నం - 530 040.

'క్రైస్తవనాడు' ప్రధాన కార్యాలయానికి పర్మనెంట్ అడ్రస్సు కొరకు పాఠకులు తమ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోవాలని కోరుతున్నాం. ప్రభువు చిత్తమైతే మనందరి ప్రార్థనా సహకారాలను బట్టి 'క్రైస్తవనాడు' పేపరుకు పర్మనెంట్ అడ్రస్సు అతి త్వరలోనే లభిస్తుందని ఆశిస్తున్నాం. ఆశపడే ప్రాణాన్ని తృప్తిపరచే దేవున్నే మనం కలిగున్నాం. అందుకు దేవునికి స్తోత్రం. - ఎడిటర్

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక





# సామర్థ్యం.. సద్వినియోగం

ప్రతివారు తమ సామర్థ్యత సద్వినియోగమవాలని కోరుకుంటారు. సద్వినియోగమైతే కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయన్నదే దానిక్కారణం. కీర్తి ప్రతిష్ఠలు తమ బ్రతుకులను లోకాన అత్యున్న స్థానానికి తీసుకెళ్లేందుకు ఉపకరిస్తాయని అనేకులు నమ్ముతారు. ఏదైనా సంపాదించుట ఎంతకష్టమో దాన్ని కాపాడుకొనుట మరింత కష్టమన్న వారూ లేకపోలేదు. తమకున్న సామర్థ్యాన్ని సక్రమంగా వినియోగించుకోలేనివారే లోకాన చతికిలబడతారు. మరికొందరైతే తమకున్న సామర్థ్యం తమకేగాక మరెవరికీ ఉపయోగపడేట్లుండరు. ఇది చాలా దౌర్భాగ్యస్థితి. అట్టివారు జీవితంలో దినదినానికి తామెంత దిగజారిపోతున్నామో కూడా గుర్తించరు. క్రైస్తవుల్లో చాలామంది బైబిల్లోగల సంగతులను మరింత తెల్సుకొనేందుకు రకరకాల కాలేజీలు, యూనివర్సిటీల పేరున వెలసిన వాటిలో చేరుతుంటారు. ఏదో అయిందనిపిస్తుంటారు. వారు ఓ సర్టిఫికెట్ వీరికిస్తారు. అంతటితో సరి. సర్టిఫికెట్స్ 'లోకాన' దేనికీ పనికిరావు. ఎందుకంటే అవిచ్చే ఎన్నో సంస్థలకు విలువే ఉండదు. కొన్నిటికి ఉన్నాయన్నా అవి 'సంఘాల్లో' పనిచేస్తూ 'జీతాలు' తీసుకొనేందుకే తప్ప మరిదేనికీ పనికిరావు. అది కూడా ఆ సంఘ పెద్దల దయాదాక్షిణ్యాలపైనే ఆధారపడి ఉంటుంది. ఇలా ఎందరో సేవకులన్పించుకుంటున్నవారు ప్రతి ప్రాంతంలోనూ ఆయా సంఘాల్లో కన్పిస్తారు. వారికున్న 'సామర్థ్యం' ఎవరికి ఉపయోగపడినట్లు? సామర్థ్యం ఉపయోగపడుటన్నది ఒక్క సేవకుల జీవితాల్లోనే కాదు 'క్రైస్తవుల్లో' అందరికీ వర్తిస్తుంది. ప్రతివారు తమకున్న 'సామర్థ్యం' దేవునిలో ఏపాటి సానబెట్టబడుతుంది? లోకానికి ఎంతగా ఉపకరిస్తుంది? అన్నది చూచుకొంటుండాలి. ఎందుకంటే.. మనకు సామర్థ్యమనుగ్రహించువారు దేవుడే అని బైబిలంటోంది.

**ఒకడు బోధించినయెడల దైవోక్తులను బోధించునట్టు బోధింపవలెను. ఒకడు ఉపచారము చేసినయెడల 'దేవుడు అనుగ్రహించు సామర్థ్యము నొంది' చేయవలెను.** ★

దైవచిత్తానుసారంగానే మనకున్న 'సామర్థ్యం' లోకానికి వెల్లడవాలి. అనేకులను దేవుని చెంతకు నడపాలి. దేవునిలో మన బ్రతుకు లోకానికి కడవరకూ సద్వినియోగమవాలి. అనేకులకు మాదిరియై ఆదర్శవంతంగావాలి.



(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పు చేర్పులతో మరలా ఇవ్వడమైంది!)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

# దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం

బ్రదర్ వై.లీలా రవిరాజు

బైబిల్ / దేవుని మాట × సైన్స్ శాస్త్రజ్ఞుల / మాట



## దేవుడు అవయవములలో ప్రతిదానిని 'తన చిత్త ప్రకారము' శరీరములో నుంచెను ★

భూమ్మీద నరులు పుట్టడం చనిపోవడం అనేది సర్వసాధారణ విషయమేనని అనేకులు తలుస్తారు! కాని అసలు ఎందుకు పుట్టాలి, ఎందుకు చనిపోవాలి అని ఒకసారి కూడా ఆలోచించరు. అలా ఆలోచించి ఎవరినైనా ఎందుకు పుడుతున్నాం, ఎందుకు చనిపోతున్నాం అని అడిగితే దానికి జవాబు చెప్పటానికి అనేక విధాలుగా ఇబ్బందిపడిపోతుంటారు. కొందరైతే మనిషిగా పుట్టడం ఏ జన్మలో చేసుకున్న పుణ్యమో అని చెబితే, మరికొందరు ప్రకృతిని అనుభవించడానికని, ఇంకొందరు ఏం చెప్పాలో తెలియక సతమతమైపోతుంటారు. అంతే గాని సరియైన జవాబు మాత్రం చెప్పలేరు. దానిని కారణం వారికి జనన మరణ విషయాలపై అవగాహనలోపమేనని భావించాలి. దీని విషయమై ఎన్నో పరిశోధనలు ప్రతిపాదనలు చేస్తూ శాస్త్రవేత్తలు తమ బిజీలో వారున్నారు. వీరికి కూడా కొంతే తెలుసని అసలు మనిషి పుట్టక వెనుకగల రహస్యం తెలియదని మనం సులువుగా గ్రహించగలం. పుట్టడం విషయంలో ఎంతోకొంత తెలుసుకుంటున్నా మరణించిన తరువాత విషయాలు ఎవరికీ తెలియవన్నది జగమెరిగిన సత్యమే. విద్యాభ్యాసంలో కూడా అతి ప్రాముఖ్యమైన ఈ రెండు విషయాలను ప్రక్కన పెట్టి, పుట్టిన ప్పటినుండి చనిపోయేంతవరకు ఆయా వ్యక్తుల జీవిత విషయాలను గూర్చి బోధించుట మనకు తెలిసిందే. సుమారు ఈ 100 ఏళ్ల లోపు జీవితాన్ని ఎలా జీవించాలో బోధిస్తున్నారు. చనిపోయిన తరువాత బ్రతుకుందని బైబిలు చెబుతున్న బోధను ఎందరు అంగీకరిస్తారు? ఆలోచించాలి. బ్రతికున్నంత వరకు సుఖసంతోషాలతో ఉన్నామా లేమా అని బేరీజు వేస్తారే తప్ప భూమ్మీదకి మనం ఎందుకు వచ్చాం అని ఆలోచించరు. జీవితాలను ఎలా మలుచుకుంటే సంతోషంగా ఉం టామోనన్నది ఆలోచించువారే అధికం. మన పిల్లలు పుట్టినప్పుడు ఎంతో సంబరపడిపోతాం. అప్పటివరకు తల్లి గర్భంలో ఉన్న ఆ శిశువు భూమ్మీదకు వచ్చిన తర్వాత మాత్రమే శ్వాస తీసుకోవడం అలవర్చుకుంటుంది. పుట్టే క్షణానికి ముందు గర్భంలో ఎలా శ్వాసిస్తుందో సంపూర్ణంగా మనకు తెలుసా అంటే అనుమానమే! గాని బిడ్డ గర్భంలో కూడా జీవించి ఉంటుందన్నది నమ్మాలి. ఎందుకంటే అప్పటి వరకు తల్లి గర్భంలో ఉన్న ఆ శిశువు తల్లి తీసుకున్న జాగ్రత్తలను బట్టి జీవిస్తుందట. అప్పటివరకు శ్వాసతో పనిలేని ఆ శిశువు భూమిమీదకు రాగానే శ్వాస తీసుకోవాలనే సమాచారం మెదడుకు చేరుతుందని, తర్వాత శ్వాసకు సంబంధించిన అవయావలు పనిచేస్తాయని, ఇవన్నీ జరిగేది కేవలం సేకన్ల వ్యవధిలోనే అని శాస్త్రవేత్తలు చెప్తారు. ఆ శిశువులో ఇన్ని మార్పులు జరుగుతుంటే మనం మాత్రం ఈ అవయవం అచ్చం నాలానే ఉందని చెప్పు కుంటూ సంతోషపడిపోతుంటాం. అది మంచిదే. ఎందుకంటే అప్పటి పరిస్థితి అటువంటిది. నాకంటూ ఒక బిడ్డ ఉందని ఆనందం. గాని ఆ శిశు వు తల్లిని గుర్తించడానికి ఎంత సమయం పడుతుందో తెలుసా? సుమారు నాలుగు నెలలు పడుతుందట. అప్పటి వరకు శిశువుకు స్పష్టంగా కన్పడదని చెప్తున్నారు శాస్త్రవేత్తలు. దానిక్కారణం శిశువు కంటిలో ఉండే కణాలు అభివృద్ధి చెందకపోవడమేనట. అవి క్రమేపీ పరిపక్వత చెందడానికి సుమారు నాలుగు నెలలు పడుతుందట. ఒక్క కంటికే కాదు శరీరంలో ఉన్న అన్ని అవయవాలు పరిపక్వత చెందడానికి కొంత సమయం పడుతుందట. ఆ శిశువులో ఇన్ని మార్పులు జరుగుతున్నట్లు మనం ఎరుగుతామా? ఎరుగలేమనే చెప్పాలి. ఇదంతా శిశువు భూమిమీదకి వచ్చినప్పుడు జరిగే ప్రక్రియ మాత్రమే. మరి భూమి మీదకి రాకముందు (తల్లి గర్భంలోఉన్నప్పుడు) బిడ్డ ఎలా ఉంది అని మనం స్కానింగ్‌లో చూస్తూ తెలుసుకుంటున్నాం. కాని పిండానికి అవయవాలెలా ఏర్పడుతున్నాయో, ఎలా అభివృద్ధి చెందుతున్నాయో అందుకు గల కారణమేంటో స్పష్టంగా ఎవరూ చెప్పలేరు. మనకైతే దేవుడు తన అద్వితీయ గ్రంథమైన బైబిల్లో బయలుపర్చారు. అందుకు దేవునికి స్తోత్రం. ఆ శిశువు క్షేమంగా భూమిమీదకి తీసుకొచ్చినది దేవుడేనని ఈ క్రింది లేఖనం ద్వారా తెలుసుకోగలం.

**నా అంతరింద్రియములను నీవే కలుగజేసితివి నా తల్లి గర్భమందు నన్ను నిర్మించినవాడవు నీవే.** ★

చదివిన లేఖనంలో ఎంతో అర్థం పరమార్థం దాగున్నదని గ్రహించాలి. ఎందుకంటే ఇంద్రియాలని కాకుండా అంతరింద్రియాలని వ్రాయబడింది గమనించండి! సాధారణంగా మనిషికి ఇంద్రియాలనేవి ఉంటాయనే మనం మన పాఠ్యపుస్తకాల్లో చదువుకున్నాం. కాని అంతరింద్రియాలుంటాయని బైబిలు స్పష్టీకరిస్తుంది. అంటే దేవుడు మనిషి ఇంద్రియాల విషయాల్లోనే కాకుండా అంతరింద్రియాలను కూడా కలుగజేస్తారని తెలుసుకోవాలి. అలాగే నా తల్లి గర్భమందు నన్ను నిర్మించినవాడవు నీవేనని దావీదు కెలా తెలుసు? ఆలోచించాలి! ఆ సంగతి దావీదు తల్లితండ్రులకే తెలియదు కదా! దేవుడు ఎవరికైతే చెప్పాలనుకుంటారో వారికి తప్ప మరెవరికీ చెప్పరు. ఎవరికైతే చెబితే ప్రపంచవ్యాప్తంగా స్థిరపడుతుందో వారినోటనుండే చెప్పిస్తారని బైబిలును చదివి గ్రహిస్తున్న కొలది అర్థమౌతుంది. మనిషిని గర్భంలో నిర్మించిందెవరో లోకానికి దేవుడు తెలియజేయాలనుకున్నారు కాబట్టి దావీదు ద్వారా తెలియజేసారు. ఎందుకంటే దావీదు చరిత్ర సాక్ష్యం గల మహారాజు. చూసారుగా దేవుడు ప్రణాళిక. అలానే మనకు తెలిసిన విషయాలను ఎవరికైనా చేరవేస్తున్నామా లేదా అని మనకై మనం పరిక్షించుకోవాలని మరిచిపోవద్దు. ఎందుకంటే ఎవరికీ తెలియని విషయాన్ని దేవుడు మనకు తెలియజేసారంటే దానిని మనం ప్రపంచానిని తెలియజెప్పాలనే తప్ప మనలో దాచుకోవడానికి కాదని గ్రహించండి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 8885362270 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

Online A/C : CHRISTAVANAADU, Current A/C : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsha Nagar Branch, Visakhapatnam - 530 040
IFSC Code : ANDB0001396

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 410 / 1 / 2, Ambedkar Nagar, Arilova,
Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601 / 9490266640

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 8885362270

The deliberate need of our nation at present

# civilization or evangelization?



Bishop M.A.Paul

I greet you in the most wonderful name of My Lord and Saviour Jesus Christ. Especially on the eve of first Anniversary of Christavanaadu. It is my earnest Prayer that God will bless each edition to be a great edification to the Christian Community and bring glory and honour to God.

Our Nations population is growing so fast, but the growth of the Church is not capable enough to evangelise such mighty increase of population.

The Challenge is so great that is to meet the real need of our nation. Our nation's population is so great. Science and technology, medicine and education reached unto paramount heights. But most of the people are not able to rise up in spritual heights. Most of them are sinking in such a terrible society where there are no moral heights. Lawlessness is increasing day by day because man has fallen intellectually, physically, socially and spirituality. Sin is increasing everywhere and in all walks of people. Sin is reigning upon the humanity. People are being corrupted and caltivated in many areas of life. Religion and education miserably failed to bring an impact on the lives of millions around the globe. We need to recognize the spiritual emptiness in personal lives, family lives and in the society at large. Many of the people are neglecting the priorites in life. Most of the people are defeated, depressed, discontented, discouraged, and backslidden even in the congregation.

Our nation to-day is facing many problems because of ineffective leadership both in Educational & Religious Organisations. Younger generation is being confused seeing the tragedy of weak men placed in higher positions. Moral standards are almost deteriorated. One of the failures of the present day church is interest in the traditions and commandments of men according to **Mathew 15:9.** We have many professional men, highly talented and learned but not annoited by God.

In view of such critical conditions of the nation - The Church ought to recognise its deliberate need and the greastest responsibility to meet the need of the increasing population. The Church need a mighty revival, which means "bringing back to the freshness of life". Christians coming back to experience a new kind of life, the abundant life which is promised by Jesus Christ. This revival involves not just a reformation but conviction of the exceeding greatness of sin, regeneration and a great cleansing. It also involves responding to the infalliable and indispendsable word of God.

The Church lost its vision, that is a revealation from God which is higher than any human method and counsel. As we all know -- where there is no vision, people perish. So the church must come back to the vision of the early Church that is to reach the unreached millions. So the desperate need of our nation is not civilization but **Evangelization.** Evangelism is the heart beat of the Church. It is the Birth of Chirst, Death of Christ and Resurrection of Jesus Chirst. He is the only source of peace, happiness & joy to the entire world. Only through this Gospel, people shall be liberated from the bondage of sin, sickness and Satan. This gospel has such a great power to influence all classes of people irrespective of caste, creed religion and culture. Revival brings a breakthrough inside the church in the lives of the people. Through evangelism, we can see a great change in our generation. Evangelism is not just an activity but it is the work of the Holy spirit. **It is the wonderful and most glorious ministry of Holy spirit.**

God is not seeking for better men and women or better methods to influence the millions of people because God will never annoint the better methods of the people. God is truly seeking for committed, faithful and dependable men who will surrender their lives for this great unfinished task.

**What is your contribution in this Glorious Ministry?**



**బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే... దుర్భోధకులకు చెక్ పెట్టే....?! అనేక మర్మగర్భ వాక్య సారాంశాలు సులువుగా నేర్పే...**

## 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

# దేవుని జ్ఞానం

ఆయన జ్ఞానమును శోధించుట అసాధ్యము. ★

యెహోవాయే జ్ఞానమిచ్చువాడు. తెలివియు, వివేచనయు ఆయన నోటనుండి (వాక్కు) వచ్చును. ఆయన యదార్థవంతులను వర్ధిల్లజేయును. ★

దేవుని తెలుసుకోవాలంటే మానవ జ్ఞానం సరిపోదు. కాబట్టి దేవుని తెలుసుకొనుట ఎలా? అన్న సందేహాన్ని దైవ గ్రంథమైన బైబిలు మనకు తీరుస్తుందనుట నిర్వివాదాంశం

**మీలో ఎవనికైననూ జ్ఞానము కొదువగా ఉన్న యెడల అతడు దేవుని అడుగవలెను,అప్పుడది అతనికి అనుగ్రహింపబడును. ఆయన ఎవనిని గద్దింపక అందరికిని ధారాళముగా దయచేయువాడు. అయితే అతడు ఏ మాత్రమును సందేహింపక విశ్వాసముతో అడుగవలెను. ★**

అట్టి విధంగా మనం పొందిన జ్ఞానమే ప్రభువైన యేసుక్రీస్తు అనగా వాక్యము. యేసుక్రీస్తును (వాక్యము) మనము కలిగియుంటే మనకేవిధమైన ఆటంకములు కలుగవు. మనమనుకున్నవన్నీ చేయించు శక్తిమంతులే ప్రభువైన యేసుక్రీస్తు. ఆయనచే పిలువబడిన వారమై క్రైస్తవులమైనాము.

**పిలువబడినవారికే క్రీస్తు దేవుని శక్తియును దేవుని జ్ఞానమునైయున్నాడు. ★**

పై మాట క్రైస్తవులందరి జీవితాలలో కనబడుతూ సాక్ష్యమివ్వాలి. క్రైస్తవులందరూ మారుమనస్సు పొందక ముందున్న జీవితాన్ని ఇప్పటి జీవితానికి బేరీజు వేసి చూసుకుంటే ఎంతో మార్పు సుస్పష్టంగా కనుబడాలి. అలా కనబడని జీవిత సాక్ష్యం గల వారుంటే వారు క్రైస్తవులే కారు. చెప్పుకొనుటకు మాత్రమే క్రీస్తువారు కానీ క్రియలులేనివారు.

**నా మార్గముల ననుసరించువారు ధన్యులు. ఉప దేశమును నిరాకరింపక దాని నవలంభించి 'జ్ఞానులై' యుండుడి. ★**

**యెహోవా తన నీతినిబట్టి 'సంతోషముగలవాడై' 'ఉపదేశక్రమమొకటి' ఘనపరచి గొప్పచేసెను. ★**

కాబట్టి పై లేఖనం ప్రకారం ఉపదేశక్రమాన్ని బాగుగా ఎరుగుటకు ప్రయత్నించి, దైవ చిత్తాన్ని ఎరిగి ఉప దేశించాలి. అట్టివారికే ఎవరూ ఎదురు నిల్వలేరని మనకు ప్రభువే లూకా సువార్తలో వాగ్దానం చేసినట్లు కనబడ్తుంది. ఆలాగున ఎరుగని వారు దేవుని మనస్సును బైబిల్లో చూడలేరు. దేవుని మనస్సు మనం ఎరుగుటకు ఈ లోక జ్ఞానం సరిపోదు. ఈ లోకజ్ఞానాన్ని వెంటాడు వారికి దేవుడే తన జ్ఞానాన్ని మరుగుచేస్తాడని గ్రహించాలి. అందుకు ఆధారమే ఈ క్రింది వాక్యం....

**నీవు వారి హృదయమునకు జ్ఞానము మరుగుచేసితివి. కావున నీవు వారిని హెచ్చింపవు. ★**

దేవుడే మరుగుచేయుటవల్ల మనుష్యుల జ్ఞానం దేవుని అర్థంచేసుకొనుటకు సరిపోవుటలేదని గ్రహించుట ఉత్తమం. అందువల్ల ఆయనను మనం వేడుకొంటే ఆయనే మనకు తగు సహాయం దయచేయును. మనం ఏమి వివరించినను ప్రతి వివరణకు బైబిల్లో లేఖనాధారం ఉం డాలి. అటువంటి వివేచన మనం కలిగి ఉండాలి. మన సొంతమాటలు వాక్చాతుర్యాలు పనికిరావు.

**వాక్చాతుర్యము గలవారి పలుకును ఆయన నిరర్థకము చేయును. పెద్దలను బుద్ధిలేని వారినిగా చేయును. ★**

**భూజనుల అధిపతుల వివేచనను ఆయన నిరర్థకపరచును. ★**

ప్రియులారా! పైన చదివిన వాక్యాలు గ్రహించారని తలుస్తాను. వాక్చాతుర్యం గలవారెందరో తరువాత కాలంలో భంగపడినట్లు చరిత్ర సాక్ష్యమిస్తుంది. కాబట్టి మనం దైవచిత్తానుసారమైన జ్ఞానాన్ని తెలుసుకొని జీవిస్తూ బోధించుటే మనకి ఆశీర్వాదం. దేవుని ఎరుగుటకు మనం తగు జ్ఞానాన్ని దేవున్నే అడగాలని మొదట్లోనే మీరు చదివిన లేఖనం చెబుతుంది.

ఆ లేఖనం ద్వారా దేవుడు మనకిచ్చిన వాగ్దానాన్ని బట్టి దేవుని జ్ఞానాన్ని అనగా యేసుక్రీస్తును మనం పొందుటకు అవకాశం ఉంది. ప్రభువే మనకు తోడై ఉం టే బైబిలు క్షుణ్ణంగా అర్థమవుతుంది. ఎందుకంటే ప్రభువే ఆత్మ గనుక. లోకజ్ఞానమెట్టిదో, దేవుడు మనకు అనుగ్రహించుజ్ఞానం ఎట్టిదో బైబిలునందే చూద్దాం.

**సత్యమునకు (వాక్యానికి) విరోధముగా అబద్ధమాడవద్దు. ఈ జ్ఞానము పై నుండి దిగివచ్చునదికాక భూసంబంధమైనదియు ప్రకృతి సంబంధమైనదియు దయ్యముల జ్ఞానమువంటిదియునైయున్నది. ★**

**అయితే పైనుండి వచ్చు జ్ఞానము మొట్టమొదటి పవిత్రమైనది, తరువాత సమాధానకరమైనది, మృదువైనది, సులభముగా లోబడునది, కనికరముతోను మంచి ఫలములతోను నిండుకొనినది, పక్షపాతమైనను వేషధారణయైనను లేనిదియునైయున్నది. నీతి ఫలము సమాధానము చేయువారికి సమాధానమందు విత్తబడును.★**

ఇంతగా దేవుడు మనకు లేఖనాల ద్వారా తన్ను తాను బయలుపరచుకొనుచుండగా గ్రహింపనివారు మనం క్రైస్తవులమనిపించు కొనదగునా? ఆలోచించండి! దేవుని జ్ఞానమైన క్రీస్తును మనం కలిగి ఉండాలి. ఆయన ద్వారా లేఖనాలను గ్రహిస్తూ లోకానికి సమాధానం ప్రకటింపవలసిన బాధ్యత గల వారము మనమే సుమా! ఆ విధంగా సమాధానాన్ని లోకానికి అనగా క్రీస్తునెరుగని వారికి ప్రకటిస్తే ఆ సమాధానం మనం ప్రకటించుచుండగా అదే సమయంలో మనకు దేవుడు తన జ్ఞానాన్ని విత్తుతానని వాగ్దానం చేసినట్లు పై లేఖనం చెప్తుంది. మన నీతికి తగిన "ఫలాన్ని" దయచేస్తానన్న దేవుని లేఖనం గ్రహించుకుందాం!

అట్టి "ఫలాన్ని" పొందుటకే మనం దేవునిచే ఆకర్షింపబడి క్రీస్తువారమైనాము. మరనేకులను క్రీస్తువారుగా మార్చుటకు సాధనాలుగా దేవుడు మనందరిని వాడుకొనుటకు ఇష్టపడుటే మనకెంతో భాగ్యం! కాదంటారా? ఆలోచించండి. అంతకుమించిన భాగ్యం ఇంకోటి లేదని నాకన్పిస్తుంది. ఎందుకంటే క్రైస్తవులైన వారు క్రీస్తు వారని, క్రీస్తు దేవుని వారని బైబిలు భరోసా ఇస్తుంది.

## టిప్స్

❑ వెన్న కరిగించేటప్పుడు అందులో కల్లుప్పు రెండు పలుకులు వేయండి... నెయ్యి పూసల్లా మృదువుగా వస్తుంది. కరివేపాకు వేస్తే సువాసన వస్తుంది. నాలుగు మెంతి గింజలు వేస్తే ఎక్కువకాలం తాజాగా ఉంటుంది.

❑ చంటిపిల్లలకు మామూలు నీరు తాగితే జలుబు చేసే అవకాశం ఉంది. కాబట్టి ఎండు ఖర్జూరం పళ్ళను కొన్నిటిని నీళ్ళలో నానవేసి ఆ నీటిని పడితే దాహం తీరుతుంది.

❑ పచ్చి కొబ్బరి చిప్పలు లోపల కొద్దిగా నిమ్మరసం రాస్తుంటే వారం రోజుల వరకు నిల్వ ఉంటాయి.

❑ ప్లాస్టిక్ బకెట్లలో కొద్గిఆ బ్లీచింగ్ పౌడర్, రాళ్ల ఉప్పు వేసి రుద్దితే అవి కొత్తవాటిలా కనిపిస్తాయి.

❑ కోడిగుడ్డు పెంకులను కిటికీలు, వెంటిలేటర్ల వద్ద పెడితే క్రిమికీటకాలు చేరవు.

**'క్రైస్తవనాడు' పేపర్లు మీరు మిస్సయ్యారా? అయితే ఈ క్రింది వెబ్‌సైట్ ను దర్శించండి.**

**www.christavanaadu.weebly.com**

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



బాప్తిస్మాల్లో రికార్డు

# విమోచన పండుగలు !



**విశాఖపట్నం :** పాస్టర్ పరమానందం మరియు ఆయన కుమారులు డా.ఎలీషా ఆనంద్, డా.శామ్ ఆనంద్‌లు తమ తమ సంఘాలచే నిర్వహించే 'విమోచన పండుగలు' ఈ యేడాదీ ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి కాపర్లు, విశ్వాసులు వేల సంఖ్యలో పాల్గొన్నారు. బోధలు విని బలపడ్డారు. ప్రతియేటా జరిగే ఈ సభల అనంతరం ఆ యా జిల్లాల నుంచి వచ్చే వందలాది విశ్వాసులు బాప్తిస్మాలు పొందుట ఇక్కడ చూడగలం. అలా ప్రతియేటా వందలాది మందికి బాప్తిస్మాలిస్తూ తమ రికార్డులను తామే తిరగరాస్తున్న విధానం అనేకుల్ని ఆశ్చర్యచకితుల్నిగావిస్తోందని వింటున్నాం. అంతగా అందరూ బాప్తిస్మాలకు సిద్దపడుటకు కారణం.. కేవలం పాస్టర్ పరమానందం కుటుంబీకులు చేస్తున్న పరిచర్య మరియు సంఘస్తులపట్ల వారు చూపే ప్రేమాభిమానాలూ మరో కారణమని విశ్వాసులే వారిని గురించి సాక్ష్యమిస్తుంటారు. వారు ప్రతియేటా సేవలో మరింత బలపడుతూ ముందుకు సాగేందుకు 'బెతెస్థా మినిస్ట్రీస్'పైగల ప్రభువు కృపే కారణమని వారు సాక్ష్యమిస్తుంటారు. ప్రతి మినిస్ట్రీగురించి, ప్రతి సంఘాధ్యక్షుల గురించి, సేవకుల గురించి, విశ్వాసుల గురించి ప్రార్థించే వారి స్వభావాన్ని మేమందరం ఎంతో ఇష్టపడతామని 'బెతెస్థా మినిస్ట్రీస్' ద్వారా నడిపించబడుతున్న విశ్వాసులు చెబుతుంటారు. అందువల్లే వారు పాస్టర్ పరమానందం కుటుంబం యెడల మరింత ప్రేమ చూపుతుంటామంటారు. అలా అందరి గురించి ప్రార్థిస్తూ సహకరించే స్వభావం మిగతా సంఘాల్లోను విలసిల్లాలన్నది వారికోరిక. ఆ కోరికను దేవుడు దీవించుగాక అని ఆశీర్వదిస్తున్న వారెందరో ఆ పరిసర ప్రాంతాల్లోనే ఉన్నారు.



పాస్టర్ పరమానందం

మార్టిన్ లూథర్ జ్ఞాపకార్థం...

# 'దిద్దుబాటు దినోత్సవం' !



బిషప్ కె.ఆర్.సింగ్



రెవ.కుమార్ దాస్



రెవ.జి.ఐజియా



రెవ.విల్సన్ బాబు

**విశాఖపట్నం :** స్థానిక క్యుయంబి చర్చ్‌లో దిద్దుబాటు దినోత్సవాన్ని రెవ.కుమార్‌దాస్ తదితరులు జరిపారు. మార్టిన్ లూథర్ క్రైస్తవ సంఘాలకి చేసిన మేలును గుర్తుచేస్తూ.. మనం చేయాల్సిందీ చెబుతూ హెచ్చరికలతో ప్రసంగించారు బిషప్ కె.ఆర్.సింగ్. సంఘకాపరి రెవ.ఐజియా మాట్లాడుతూ బాప్టిస్టులమైన మేము లూథరన్ సంఘాలతో కలిసి ఈ దిద్దుబాటు దినోత్సవంలో పాల్గొనుట మమ్ము ఎంతో ఆనందింపజేసిందన్నారు. ఈ కార్యక్రమానికి మా క్యుయంబి (క్వర్క్ మెమోరియల్ బాప్టిస్ట్) చర్చి వేదిక కావటం మరింత సంతోషాన్ని కలిగించిందని క్యుయంబి సంఘ పెద్దలన్నారు. సంఘ పెద్దలు భాస్కరరావు, దేవసహాయంలు మార్టిన్ లూథర్‌ను గురించి వివరించారు. రెవ.జి.ఐజియా మార్టిన్ లూథర్ చరిత్రను చిత్రాలుగా చూపుతూ వివరించారు. పాల్గొన్నవారిలో రెవ.విల్సన్‌బాబు, ఇంజనీరు బత్తుల రాజారావు, ప్రొఫెసర్ అబ్రహామ్ తదితరులున్నారు.



ప్రొఫెసర్ అబ్రహామ్

# గతేడాది వచ్చిన 'హుద్ హుద్' తుఫాను నుంచి కాపాడిన దేవునికి కృతజ్ఞతగా..

'ఏ డే ఆఫ్ రెస్టోరేషన్' అంటూ స్థానిక గురజాడ కళాక్షేత్రంలో విశాఖ క్రైస్తవనాయకులు ఏర్పాటుచేసిన కూటమిలో ప్రసంగించిన పి.జె.స్టీఫెన్ పాల్. (అందుకు సంబంధించిన చిత్రాలివి)



పి.జె.స్టీఫెన్ పాల్



బిషప్ ఎం.ఎ.పాల్



డా.పి.యేసుపాదం



'రెస్టోరేషన్ డే' అంటూ బిషప్ ఎం.మోహనరావు తమ క్యాంపస్‌లో ఏర్పాటుచేసిన కూటమిలో ప్రసంగించిన బిషప్ ఎం.ఎ.పాల్. (అందుకు సంబంధించిన చిత్రాలివి)



బిషప్ ఎం.మోహనరావు



బిషప్ ఎం.ఎ.పాల్



చర్చ్ ఆఫ్ క్రైస్ట్ (క్రీస్తు సంఘం)

# సువార్త సభలు



'సువార్త సభలు' నిర్వహిస్తూ మరనేక 'క్రీస్తు సంఘములు' ఆ ఒరవడిని పాటించేందుకు కారణ మౌతున్నారు బ్రదర్ సామ్యూల్ రాజు (బిక్కవోలు). క్రీస్తు సంఘాలు కూడా 'సువార్త సభలు' ముమ్మరంగా నిర్వహించాలన్న కోరికను ఆ యా సంఘ నాయకుల్లో ఆయన కలిగిస్తున్న విధానం ఎంతో మెచ్చుకోదగిందని ఆయన్ని గురించి మిగతా క్రీస్తు సంఘాల వారు సాక్ష్యమిస్తుంటారు. సువార్త సభల నిర్వహణపట్ల బిక్కవోలు (తూ.గో.జిల్లా) క్రీస్తు సంఘ నాయకులు బ్రదర్ సామ్యూల్ రాజు చూపుతున్న ఆసక్తిని బట్టి ఆయనకు అభినందనలు తెలుపుతూ తమ ప్రాంతాల్లోను అట్టి సభలు నిర్వహించాలని వారు కోరుతున్నారని వింటున్నాం.

సెయింట్ లూక్స్ విద్యా సంస్థల క్యాంపస్‌లో...

# ఉజ్జీవ స్వస్థత ఉపవాస ప్రార్థనా మహోత్సవాలు





బ్రదర్ ఎస్.డానియేల్ డేవిడ్



డా.లూక్

**విశాఖపట్నం :** రెవ.పాల్‌రత్నం మరియు వారి కుటుంబీకుల ఆధ్వర్యంలో సెయింట్ లూక్స్ విద్యాసంస్థల స్థలంలో నిర్మించబడిన చర్చ్‌లో 'ఉజ్జీవ స్వస్థత ఉపవాస ప్రార్థనా మహోత్సవాలు' మూడు రోజులపాటు జరిగాయి. ఈ కార్యక్రమానికి సెయింట్ లూక్స్ విద్యాసంస్థల అధినేత బ్రదర్ ప్రీతం లూక్ నిర్వాహకులుగా ఉన్నారు. ప్రసంగానికి బెంగుళూరుకు చెందిన బ్రదర్ ఎస్.డానియేల్ డేవిడ్ విచ్చేశారు. మూడు రోజులూ విశ్వాసులు, స్థానిక కాపర్లు పాల్గొని దేవుని స్తుతించారు. సెయింట్ లూక్స్ విద్యాసంస్థలకు ప్రభుత్వమిచ్చిన స్థలం నిరుపయోగంగా విడిచిపెట్టలేదని ఈ సందర్భంలో 'క్రైస్తవనాడు'కు వివరణ ఇచ్చారు బ్రదర్ ప్రీతం లూక్. ప్రభుత్వం స్థలం కేటాయించిన దగ్గర్నుంచి నేటి వరకు స్థలాన్ని కాలేజీ ప్రాంగణాలు నిర్మించేందుకు అనువుగా తీర్చిదిద్దుతూనే ఉన్నామన్నారు. గతేడాది 'హుద్ హుద్' తుఫాను సృష్టించిన బీభత్సానికి స్థలంలో నిర్మాణం గావించబడినవన్నీ అపారనష్టానికి గురి అయ్యాయని ఆయన 'క్రైస్తవనాడు'కు చెప్పారు. అంత నష్టం కలిగినా ఏమాత్రం వెరువక తిరిగి నిర్మించే పనిలోనే వారున్నారన్నది అక్కడి పరిస్థితి చూస్తే ఎవరికైనా ఇట్టే తెలిసిపోతుంది. ఈ స్థలంపై విశాఖ క్రైస్తవుల్లో జరిగే చర్చలో నిజంలేదన్నది అందరికీ తెలియాల్సి ఉందన్నది వారి కోరిక. తాము అనుకున్న రీతిన ప్రతీ నిర్మాణం జరుగుతుందని, ఆ తర్వాతే ఇక్కడికి 'సెయింట్ లూక్స్ విద్యాసంస్థలు' షిఫ్ట్ అవుతాయని, గత 'క్రైస్తవనాడు'లో వచ్చినదాన్ని బట్టి ఈ వివరణ ఇస్తున్నామని 'సెయింట్ లూక్స్ విద్యాసంస్థల' డైరెక్టర్ బ్రదర్ ప్రీతంలూక్ చెప్పారు. సంస్థచే నిర్వహించబడుతున్న కార్యక్రమాల గురించి ప్రార్థనల్లో గుర్తుచేసుకోవాలని వారు కోరుతున్నారు. **(గత 'క్రైస్తవనాడు'లో వచ్చిన దానిపై మరింత 'లోతైన వివరణ' తదుపరి 'క్రైస్తవనాడు'లో ఇస్తాం. విశాఖ కాపర్లు, విశ్వాసులు ఆ వివరణ చదవాలని కోరుతున్నాం - ఎడిటర్.)**



రెవ.పాల్‌రత్నం


# శరవేగంగా నిర్మాణమౌతున్న 'సిమ్స్'




**విజయనగరం :** 140 ఏండ్ల చరిత్ర చర్చి 'సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ చర్చ్'ది. ఆ చర్చ్ నూతన రూపు దాల్చుకుంటున్న సంగతి పాఠకులకు విదితమే. అతి త్వరలో ప్రారంభోత్సవానికి నోచుకోనుందీ చర్చ్. అందుకు సంఘపెద్దలు, సెక్రటరీ 'సంఘమిత్ర'



పాస్టర్ & ప్రెసిడెంట్ రెవ.జోసఫ్ ప్రకాశ్



సెక్రటరీ : 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్



ట్రెజరర్ రెవ.ఎం.ఎ.నాయుడు

డా. ఆర్. ఎస్. జాన్, ట్రెజరర్ రెవ.ఎం.ఎ. నాయుడు, సంఘ కాపరి మరియు అధ్యక్షుడైన రెవ.ఎం. జోసఫ్ ప్రకాశ్‌లు చేస్తున్న ఎనలేని కృషే కారణమంటున్నారు విజయనగర ప్రాంత కాపర్లు, విశ్వాసులు. సంఘ విశ్వాసుల ప్రార్థనా సహకారాలు అందుకు తోడై నిర్మాణం శరవేగంగా జరుగుతుంది. విజయనగరానికే తలామానికంగా రూపుదాల్చుకోనుందీ సంఘం అంటున్న సాక్ష్యాలు ఉత్తరాంధ్ర క్రైస్తవ సంఘాల్లో బలంగా వినబడుతున్నాయి. రాబోవు రోజుల్లో ఆ యా వివరాలతో బాటు సంఘ చరిత్రను పాఠకులకు అందించనున్నాం. నవంబర్ 14న కానుకల పండుగ జరుపుకోనుంది సిమ్స్ చర్చ్.

## విశాఖపట్నం QMB చర్చ్‌లో కృతజ్ఞతార్పణల పండుగ

స్థానిక క్యూయంబి చర్చ్‌లో ఈ నెల 10న కృతజ్ఞతార్పణల పండుగ జరిగింది. సంఘాధ్యక్షులు భాస్కరరావు, సంఘకాపరి



రెవ.జి.ఐజియా

రెవ.జి.ఐజియా, సంఘ పెద్దలు విశ్వాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డా.టి.వెంకటేశ్వర రావు దంపతులు ప్రారంభించారు.





సంఘ పెద్దలు దేవసహాయం, బి.రాజారావు, టి.ఐజక్

## చాకిరేవు

-ఎడిటర్

# క్రైస్తవ ముసుగులో.. 'మంత్రగాళ్లు'!

**మంత్ర'ప్రయోగపు' కొడుకులారా, 'వ్యభిచార' సంతానమా, 'వేశ్యా'సంతానమా, మీరిక్కడికి రండి. మీరెవని 'ఎగతాళి' చేయుచున్నారు? ఎవని చూచి నోరు తెరచి నాలుక చాచుచున్నారు? మీరు 'తిరుగుబాటు' చేయువారును 'అబద్ధికులును' కారా? ★**

చదువబడిన వాక్యంలో తిట్లు నేడనేకమంది బోధకులకు సరిపోతాయి. క్రైస్తవముసుగులో రకరకాల గారఢీలు చేస్తున్న బోధకులెక్కువైపోతున్నారు. వారి హంగు ఆర్భాటాలు చూచి అమాయకులెందరో మోసానికి గురౌతున్నారు. 'వాక్యంలో' పట్టులేక బైబిలును సరిగా చదవకపోవుటే అందుక్కారణం. ఇది అక్షర సత్యం. ఆత్మీయ నిజం. అనేకమంది గారఢీ సీమోన్ల అవతారమెత్తుతున్నారు. స్వస్థతావరంగలవారేనంటూ డబ్బాలు కొట్టుకుంటున్నారు. వారి భజనపరులు ఆ విషయానికి మరింత ప్రచారం కల్పిస్తుంటారు. తద్వారా జనమే జనం. వారి సభలకు వేలం వెర్రిగా పరుగెడుతుంటారు. నిజానికి వారికి జరిగేది ఏదీ ఉండదన్నది బైబిల్లో పట్టున్నవారి మాట. ఓ రకంగా చాలెంజ్‌కూడాను.

కొబ్బరి నూనె సీసాల వ్యాపారంలో లక్షలాది రూపాయలు సంపాదన అట్టి 'మంత్రగాళ్ల'కు చేరుతుంది. రూమాళ్ల రూపాన తెల్లని గుడ్డలు అమ్ముతూ లక్షలు సంపాదించేస్తున్నారు. ఇవన్నీ సామాన్య, దీర్ఘకాల, భయంకర రోగాల్ని సహితం తగ్గించేస్తాయంటూ ప్రగల్భాలు పలుకుతుంటారు ఆయా బోధకులు, వారి చెంచా గాళ్లు. అయితే స్వస్థతకు 'క్రైస్తవనాడు' వ్యతిరేకమా? అట్లనుకోకండి. క్రైస్తవులే కాదుగాని ఆస్తికులైన ఇతరులూ దేవుడు బాగుచేస్తారని నమ్ముతారు. బాగవకపోతే క్రైస్తవులు దేవున్ని విడిచేస్తారా? క్రైస్తవులు దేవున్నుంచి కోరేది స్వస్థతా? లేక రక్షణా? యేసు రక్షకుడని వ్రాయబడింది. ఆ రక్షణలో మనముంటేచాలు. మనకన్నీ వాటంతటవేవస్తాయి. దేవున్ని బైబిలు ద్వారా ఎరుగుతూ దాన్ని ఆచరణలో చూపితే చాలు. అన్నీ అడక్కుండానే ఇచ్చేదేవున్నే మనం కలిగున్నాం. మోసగాళ్ల, మంత్రగాళ్ల బారినపడి కుదేలు అవనవసరం లేదు.

క్రైస్తవం పేరట మంత్ర తంత్ర గారఢీ విద్యలవంటి లేని వాటితో పబ్బంగడుపుకునే ప్రతి వారూ పై వాక్యంలో వ్రాయబడినట్లు 'మంత్రప్రయోగపు కొడుకులే'! 'వ్యభిచార' సంతానమే. 'వేశ్య' సంతానమే. అందెట్టి సందేహంలేదన్నది బైబిలు పండితుల వ్యాఖ్యానం. వారందరూ వాక్య వ్యతిరేకులు. అనగా 'తిరుగుబాటు' చేయువారు. సత్యాన్ని అసత్యంగా బోధిస్తూ కోట్లకు పడగలెత్తుతున్న 'అబద్ధికులు'. వారి బ్రతుకులు కడకు నికృష్టంగానే ముగుస్తాయి. ఆ తర్వాత నరకమే వారిచోటు.

యేసుక్రీస్తును వెంబడించక వారినే గుడ్డిగా అనుసరించేవారి గతీ కడకు అలాగే ఉంటుందన్న వాక్యాసక్తి పరుల మాటలు కాస్త చెవిన పెట్టాలని కోరుతున్నాం. దేవుడిచ్చేవి కోరక, దేవున్నే కోరేవారే ధన్యులు. 'క్రైస్తవనాడు' పాఠకులు అట్టివారే కావాలన్నది మా ఆశ. అందుకే మా ఈ 'ఆరాటం'. వాక్యం కోసం మా 'పోరాటం'. మరింత వివరణకై మీ సందేహాలు వ్రాయండి. మరనేకులకు ఈ విషయాలు తెలపండి.

లోకస్థులు మనల్ని కూడా మూఢభక్తి పరులమనరాదు. మూఢభక్తి ఎవరికీ మేలుచేయదు. లోకాన విజ్ఞులూ దాన్ని ఒప్పరు. మన భక్తి వాక్యానుసారమైనదై ఉండాలి. ఆ 'వాక్యం వెల్లడి అగుట తోడనే వెలుగు కలుగును' అన్నది మన కుటుంబాల ద్వారా జరగాలి. అట్టివారే దేవునికిష్టులు. వాక్యాన్నే నమ్మండి. మోసగాళ్లనుకాదు. వాక్యాన్ని కూడా తమ 'చేష్టలకు' అనుకూలంగా మార్చుకున్న / కుంటున్న వారిని సమాజానికి బాహాటంగా పట్టి అప్పగించాలి. క్రైస్తవంలో అట్టి మూఢాచారాలులేవని నిరూపించాలి. అందుకు వాక్యం నేర్చుకొనుట తప్పనిసరి. మరిన్ని 'సత్యసంబంధ' వివరణలకై 'క్రైస్తవనాడు' కొరకు ప్రార్థించాలని కోరుతున్నాం.

**'క్రైస్తవనాడు' పేపర్లు మీరు మిస్సయ్యారా? అయితే ఈ క్రింది వెబ్‌సైట్ ను దర్శించండి.**

**www.christavanaadu.weebly.com**

## విశాఖ క్రైస్తవ సంఘానికో ప్రత్యేక విజ్ఞప్తి

మన దేశ క్షేమాభివృద్ధి కొరకు ప్రతి ఆదివారం ఆరాధనల్లో మూడు ప్రత్యేకమైన ప్రార్థనా విన్నపములు గుర్తుచేసుకోగలరు

1) మన దేశమంతా దేవుని గూర్చిన జ్ఞానములోనికి రావాలని
2) ప్రభువు ఇచ్చిన ఆజ్ఞ - మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వ సృష్టికి సువార్త ప్రకటించబడాలని
3) భారతదేశ ఐకమత్యం కొరకు ప్రార్థన చేయండి

– బిషప్ ఎం.ఎ.పాల్

# మాదిరంటే..?

దేవుని కలిగుండి, ఆయన్నే తమ 'తండ్రి'గా ఇతరులకు పరిచయం చేస్తున్నవారందరూ.. లోకానికి సంబంధించినవేవీ కోరరు. అన్నింట్లోను సంపూర్ణులే! ఎందుకంటే మన తండ్రియైన దేవుడు సంపూర్ణులు. ఈ భావన ఉన్నవారు లోకంలో అందరూ తమ కుటుంబీకులే అంటారు. అట్టి వారికి లోకంలో 'ఇది' లేదు అన్పించదు. 'అది' కావాలి అన్న కోరికా ఉండదు. కలిగి ఉన్నదాంట్లోనే సంతృప్తి కలిగుంటారు. దేవుని పిల్లలుగా, నిర్భయంగా, నిశ్చింతగా జీవిస్తారు. ప్రభువైన యేసుక్రీస్తు ఈ లోకానికి తెలిపిందిదే. దాన్నే ఆయన వెంబడించిన శిష్యులు అనుసరించారు. మాదిరి కనబరిచారు. అదే మనకూ మాదిరి. ఆ మాదిరియే మనము మన కుటుంబీకులకేగాక మన తరంవారికి ఇవ్వగలగాలి. మాదిరంటే..? మన వారికి ఎవర్నో చూపి వారిలా బ్రతకాలి అని చెప్పుటకంటే మనల్నే చూపుకోగలగాలి. అట్టి స్థితికి క్రైస్తవులందరూ రావాలి. అందుకు దేవుని వాక్యాన్ని అనుదినం చదువుతూ గ్రహించాలి. గ్రహించిందాన్ని బ్రతుకులో ఆచరణలో అందరికి తేటగా కన్పడేట్లు చూపగలగాలి. అపుడే లోకానికి మనము క్రైస్తవులంగా.. కాదు కాదు 'క్రీస్తులు' గానే కన్పడగలం! ఏమంటారు?

# క్రైస్తవనాయకుల ముసుగులో అనేక విధాల దోపిడీ!

❑ ప్రముఖరాజకీయ నాయకులతో ఫోటోలు ❑ మీ గురించే మా పోరాటాలు
❑ మా పోరాటకమిటీ మీ సంస్థలకు దన్నుగా ఉంటుంది.
❑ మీ స్థలాలు, చర్చిల గొడవలు మేం తీరుస్తాం. ❑ మాకు ఫలానా నాయకుడు లేక నాయకురాలు అండ. ❑ సమాధులు, కమ్యూనిటీ హాళ్ల స్థలాలకై నిరంతరం పోరాడుతామంటారు. ❑ ఇంకా.. ఇంకా.. ఇంకా...

ఇలా అనేక రకాల భరోసాలిస్తూ అమాయకులను, అత్యాశగల క్రైస్తవులనూ దోచేస్తున్న దోపిడీదారులపై క్రైస్తవనాడు కథనాలు! రెండు తెలుగు రాష్ట్రాల్లోను ఇలాంటి దోపిడీదారులున్నట్లు సమాచారం. క్రైస్తవనాడు వారిపై దృష్టి సారించింది. వీలును బట్టి వివరించ సంకల్పించాం! చదివి అట్టివారి బారిన పడకండి.. అనేకులను పడనివ్వకండి. మీరట్టి మోసగాళ్ళ బారిన పడరాదన్నదే క్రైస్తవనాడు కోరిక. అందుకే మా ఈ వివరణలు. అలాంటి దోపిడీదారులకు బైబిల్లో అసలు వాక్యావగాహనే ఉండదు. బైబిల్లో దేవుడు ఏం చెప్పారో వారికి అసలు తెలియదు. అది వారికి అక్కరే లేదు. వారికి కావాల్సిందంతా ధన సంపాదనే. పేరుకే ఆయా నాయకులకు ఆఫీసులు. అందు హంగామానే తప్ప మరేమీ ఉండదన్నది పరీక్షిస్తే ఎవరికైనా ఇట్టే తెలిసిపోతుంది. ప్రతి వారి సందేహాలకు చెక్ పెట్టాలన్న 'క్రైస్తవనాడు'కు అందుకు సంబంధించిన మీ వివరణలూ పంపొచ్చు. ఇప్పటికే ఎవరైనా అలా మోసపోతే మాకు వెంటనే తెలియజేయండి. వాటిని ప్రచురించి సంబంధిత ప్రజా ప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకెళ్తాం. రండి! క్రైస్తవనాడు సంకల్పానికి చేయూత నివ్వండి. మోసగాళ్ల బారిన ఇకపై ఎవ్వరూ పడకుండేట్లు చూద్దాం.

క్రైస్తవులందరి ప్రయోజనార్థం అనేకుల కోరికపై మరోసారి ఇదివ్వడమైంది. పాఠకులిది గమనించి ఈ విషయాలు వీలున్నంత మందికి తెలపాలని కోరుతున్నాం.
– బ్రదర్ వైకెయార్.

# గర్వము

- డా.జాయ్ చెరియన్
'యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్',
రాం నగర్,
(హైద్రాబాద్)



గర్వము అనేది మహా పాపము. చాలా మంది దానిని పాపముగా పరిగణించరు. దేవుడు ద్వేషించే పాపములలో 'గర్వము' అతి ఘోరమైనది. అనేకులకు గర్వముంటుంది కాని పైకి కనబడనీయరు. వారి హృదయము అహంకారముతో నిండి యుంటుంది. ఇతరుల కంటే వారే గొప్పవారనే తలంపు కలిగియుంటారు. గర్వహృదయులు యెహోవాకు హేయులు. అందుకే మీలో గర్వముంటే తొలగించుకోవాలి.

కొందరు వారి కులమును బట్టి గర్విస్తారు. మేము అగ్ర కులస్థులమని గొప్పలు చెప్పుకుంటారు. యేసురక్తములో కడుగబడిన తరువాత కులమత భేదములు ఉండవు. అందరికి ఒకటే మార్గము. ఒకటే కులము. అదే యేసుక్రీస్తు. కొందరు వారి అందమును బట్టి గర్విస్తారు. కాని అందము మాయమైపోయి నీ ముఖము వికారముగా మారుటకు క్షణము పట్టదు. ఏదైనా యాక్సిడెంట్ జరిగితే నీ అవయవములు కోల్పోవడానికి ఎంత సేపండి! పక్షవాతము వస్తే ముఖము వికారమవుతుంది. అందుకే ఈ రోజు నీవు చక్కగా ఉన్నావంటే అందమును బట్టి అతిశయించక ఆ అందమిచ్చిన దేవుని స్తుతించాలి. కొందరు వారికున్న హోదాను బట్టి ఉద్యోగమును బట్టి గర్విస్తారు. నీవు ఈ రోజు ఆ స్థానములో ఉన్నావంటే దేవుని కృపయే. నీకు ఆరోగ్యమిచ్చి, నీ రాకపోకలయందు నిన్ను కాపాడి నీవు చదువుకోవడానికి సహాయముచేసి నిన్ను జ్ఞానముతో నింపిన దేవుని స్తుతించాలి. కొందరు వారికున్న బలమును బట్టి గర్విస్తారు. దేవుడు నీకు బలమిచ్చింది బలహీనులను సహాయపడుటకే అని గుర్తించాలి. ఇతరుల సహాయమునకు దేవుని కార్యములు జరిగించడానికి నీ బలము ప్రయోజనకరముగా ఉండాలి. లేకుంటే నీవెంత బలవంతుడవైనా లాభమేంటి? కొందరు వారికున్న ధనసంమృద్ధిని బట్టి బంగారమును బట్టి గర్విస్తారు. నీ బడ్బు నిన్ను రక్షించదు. నీ బంగారము నిన్ను రక్షించదు. ఒకని కలిమి విస్తరించుట వాని జీవమునకు మూలము కాదని వాక్యము బోధిస్తుంది. దేవుడు నీ కనుగ్రహించిన ఏ ఆశీర్వాదమునుబట్టి గర్వించకుండా, నేనేమైయున్నానో అది కేవలము నీ కృపయేనని ఎల్లప్పుడు దైవభయము కలిగి కృతజ్ఞతతో జీవించాలి. గర్వముతో విర్రవీగితే నీకున్న సమస్తమును దేవుడు రెప్పపాటులో తీసివేయగలడు. అందుకే నీ హృదయమును పరీక్షించుకొని గర్వముంటే తొలగించుకోవాలి. ప్రార్థన ద్వారా, యేసు రక్తప్రోక్షణ క్రిందకు వచ్చి నిన్ను నీవు పరిశుద్ధపరచుకోవాలి. కొందరు వారిలో గర్వముందని అంగీకరించరు. కొందరు మేము చాలా తగ్గింపు గలవారమని గర్విస్తారు. దేవుని మించిన ఎట్టి అతిశయమైనా అది చెడ్డదని గ్రహించాలి.

**'యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు - జ్ఞాని తన జ్ఞానమునుబట్టియు శూరుడు తన శౌర్యమునుబట్టియు అతిశయింపకూడదు, ఐశ్వర్యవంతుడు తన ఐశ్వర్యము నుబట్టి అతిశయింపకూడదు. అతిశయించువాడు దేనినిబట్టి అతిశయింపవలెననగా, భూమిమీద కృపచూపుచు నీతి న్యాయములు జరిగించుచున్న యెహోవాను నేనేయని గ్రహించి నన్ను పరిశీలనగా తెలిసికొనుటనుబట్టియే అతిశయింపవలెను; అట్టి వాటిలో నేనానందించువాడను.'**

– యిర్మీయా 9:23,24

నీవు గర్వించావంటే నీ గర్వమే నిన్ను నశింపజేస్తుంది. నీవు దేవుని కంటె ఎక్కువగా దేనిని ప్రేమించినా అదే నీకు ఆయాసముగా మారిపోతుంది.

**'నాశనమునకు ముందు గర్వము నడచును. పడిపోవుటకు ముందు అహకారమైన మనస్సు నడచును.'** – సామెత. 16:18

**'గర్వహృదయులందరు యెహోవాకు హేయులు. నిశ్చయముగా వారు శిక్ష నొందుదురు.**

– సామెత. 16:5

గర్వహృదయులంటే దేవునికి అసహ్యము. అట్టి వారు దేవుని శిక్ష పొందుతారు. గర్వహృదయులను దూరమునుండే తెలిసికుంటాడని వాక్యములో వుంది.

**'గర్వము అహంకారము దుర్మార్గత కుటిలమైన మాటలు నాకు అసహ్యములు.'** – సామెత. 8:13

**'ఎవని గర్వము వానిని తగ్గించును వినయ మనస్కుడు ఘనతనొందును.'** – సామెత. 29:23

నీకున్న గర్వమే నీ అభివృద్ధికి ఆటంకమయిపోతుంది. నిన్ను ఎవరో అణచివేయనవసరము లేదు, నీ గర్వమే నిన్ను అణచివేస్తుంది. వినయమనస్కులవారు ఘనత నొందుతారు. కాబట్టి వాక్యపు వెలుగులో నిన్ను నీవు పరీక్షించుకొని గర్వముంటే తొలగించుకోవాలి. యెహోవా మహోన్నతుడైనను దీనులను లక్ష్యపెడతారు. వినయముగలవారి ప్రాణమును ఉజ్జీవింపజేయుటకు ఆయన దీనుల మధ్య నివాసము చేస్తాడు.

**'మహా ఘనుడును మహోన్నతుడును పరిశుద్ధుడును నిత్యనివాసియునైనవాడు ఈలాగు సెలవిచ్చుచున్నాడు. - నేను మహోన్నతమైన పరిశుద్ధస్థలములో నివసించువాడను. అయినను వినయముగలవారి ప్రాణమును ఉజ్జీవింపజేయుటకును నలిగినవారి ప్రాణమును ఉజ్జీవింపజేయుటకును వినయముగలవారి యొద్దకు దీనమనస్సుగలవారియొద్దను నివసించుచున్నాను.'** – యెషయా 57:15

క్రీస్తుయేసుకు కలిగిన ఈ మనస్సు మనము కలిగియుండాలి. ఆయన దేవుని స్వరూపమైయుండి, దేవునితో సమానముగా ఉండే ఆ పరలోక భాగ్యమును విడిచి తన్నుతాను రిక్తునిగా చేసికొని శరీరధారిగా భూలోకమునకు వచ్చి మరణము పొందునంతగా విధేయత చూపినందున ఎంతగా హెచ్చింపబడ్డాడంటే ప్రతి మోకాలు యేసు నామములో వంగిపోవాల్సిందే; ప్రతి నాలుక ఆయనను మహిమపరచవలెను. ప్రతి నామమునకు పైనామమును ఆయనకు అనుగ్రహించాడు. తన్ను తాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడతాడు. హెచ్చించువాడు దేవుడేయని గ్రహించాలి.

**'క్రీస్తుయేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి. ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. మరియు, ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువమరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్నుతాను తగ్గించుకొనెను. అందుచేతను పరలోకమందున్న వారిలో గాని భూమిమీద ఉన్నవారిలోగాని, భూమి క్రింద ఉన్నవారిలోగాని, ప్రతివాని మోకాలును యేసునామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామమునకు పై నామమును ఆయనకు అనుగ్రహించెను.'** – ఫిలిప్పీ 2:5-11.

యేసు ప్రభువు శిష్యులకు ప్రార్థన గూర్చి ఒక ఉపమానము బోధిస్తాడు. ప్రార్థన అంటే నిన్ను నీవు తగ్గించుకొని దేవుని సహాయము వేడుకోవడమే. కాని ఈ ఉపమానములో పరిశయ్యుడు తన్ను తాను హెచ్చించుకుంటున్నాడు. తానెంత గొప్పవాడో చాటించుకుంటున్నాడు. గర్వపు మాటలు పలుకుతున్నాడు. నేను ఇతరులవలె మరియు ఈ సుంకరివలె లేనందుకు కృతజ్ఞతాస్తుతి చెల్లిస్తున్నాను అంటూ అహంభావముతో మాట్లాడుతున్నాడు. చాలామంది ఇలాగే ప్రార్థనలో డంబము ప్రదర్శిస్తారు. మేము గొప్పవారమని, వారి కంటె మాకు ఎక్కువ జ్ఞానముందని, ఉపవాసముంటామని గొప్పలు చెప్పుకుంటారు. అట్టి ప్రార్థన దేవునికయిష్టము. తప్పక వారు వారి ఫలము పొందుతారు. మనము దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించాలి. ఆయన చేసిన ఉపకారములు జ్ఞాపకము చేసికోవాలి. అంతేగాని వారివలె, వీరివలె మేము ఉండనందుకు అని కాదు. నిన్ను సజీవుల లెక్కలో ఉంచినందుకు సిలువలో నీ కొరకు తన ప్రాణమునర్పించి నిన్ను రక్షించినందుకు దేవుని స్తుతించాలి. దశమభాగము ఇవ్వడము దేవుని ఆజ్ఞ. దేవుడిచ్చిన దానిలో కొంత దేవునికియ్యడము గొప్ప పనికాదు నీవు అతిశయించడానికి. అయితే సుంకరి దూరముగా నిలుచుండి ఆకాశము తట్టు కన్నులెత్తుటకైనా ధైర్యము చాలక రొమ్ము కొట్టుకొనుచు - దేవా పాపినైన నన్ను కరుణించుమని పశ్చాత్తాప హృదయముతో విరిగి నలిగిన హృదయముతో చిన్న ప్రార్థన చేశాడు. దేవుడతని ప్రార్థన అంగీకరించి పరిసయ్యుని కంటె సుంకరిని నీతిమంతునిగా తీర్చాడు. నీవు ఎంతగా తగ్గించుకుంటే అంతగా హెచ్చింపబడతావు.

**'తామే నీతిమంతులమని తమ్ము నమ్ముకొని యితరులను తృణీకరించు కొందరితో ఆయన ఈ ఉపమానము చెప్పెను - ప్రార్థనచేయుటకై యిద్దరు మనుష్యులు దేవాలయమునకు వెళ్లిరి. వారిలో ఒకడు పరిసయ్యుడు, ఒకడు సుంకరి. పరిసయ్యుడు నిలువబడి - దేవా, నేను చోరులును అన్యాయస్థులును వ్యభిచారులునైన యితర మనుష్యులవలెనైనను, ఈ సుంకరివలెనైనను ఉండనందుకు నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. వారమునకు రెండు మారులు ఉపవాసము చేయుచు నా సంపాదన అంతటిలో పదియవ వంతు చెల్లించుచున్నానని తనలోతాను ప్రార్థించుచుండెను. అయితే సుంకరి దూరముగా నిలుచుండి, ఆకాశమువైపు కన్నులెత్తుటకైనను ధైర్యముచాలక రొమ్ము కొట్టుకొనుచు - దేవా, పాపినైన నన్ను కరుణించుమని పలికెను. అతనికంటె ఇతడు నీతిమంతుడుగా తీర్చబడి తన యింటికి వెళ్లెనని మీతో చెప్పుచున్నాను. తన్ను తాను హెచ్చించుకొనువాడు తగ్గింపబడుననియు, తన్ను తాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడుననియు చెప్పెను.'** – లూకా 18:9-14

నేను నా చిన్న తనములో అందరికన్నా తెలివైనదానినని, నేనే కాన్వెంట్ స్కూల్‌లో చదువుతున్నానని, ఇంగ్లిష్ మాట్లాడుతానని, తెల్లగా అందముగా ఉంటానని ఎంతో గర్వించేదానిని. నా తల్లి రేచల్ మాథ్యూగారు ఇది గమనించి తగ్గింపు గూర్చి చక్కని ఉపమానముతో నాకు నేర్పించారు. నన్నొక ఎగ్జిబిషన్‌కు తీసుకువెళ్లి ఒక బంతిని కొనిచ్చి గట్టిగా నేలకు కొట్టమని చెప్పింది. బంతి నేలకు కొట్టగానే అంతే వేగముతో పైకి లేచింది అలాగే నిన్ను నీవు తగ్గించుకున్నప్పుడు దేవుడు హెచ్చిస్తాడు. ఏ విషయములో గర్వించకూడదు. గర్వము నాశనమునకు కారణమని చెప్పి నన్ను సరిచేసింది. దేవునికి స్తోత్రం!

దేవుని సన్నిధిలో ఉండే ప్రధాన దూతయైన లూసీఫర్ సంగీత విద్వాంసుడు. గాయకుడు, అందగాడు. అతనిలో గర్వము ప్రవేశించి దేవునితో సమానమని ఎంచుకొనగా పాతాళమునకు త్రోయబడ్డాడు. పరలోకములో దేవుని సన్నిధిలో ఉండే భాగ్యమును పోగొట్టుకున్నాడు. గర్వముతో తన్నుతాను హెచ్చించుకొని పాతాళములో ఒక మూలకు త్రోయబడ్డాడు.

**'తేజోనక్షత్రమా, వేకువచుక్కా, నీవెట్లు ఆకాశమునుండి పడితివి? జనములను పడగొట్టిన నీవు నేలమట్టమువరకు ఎట్లు నరకబడితివి? - నేను ఆకాశమునకెక్కిపోయెదను, దేవుని నక్షత్రములకుపైగా నా సింహాసనమును హెచ్చింతును, ఉత్తరదిక్కుననున్న సభాపర్వతము మీద కూర్చుందును; మేఘమండలము మీదికెక్కుదును. మహోన్నతునితో నన్ను సమానునిగా చేసికొందును అని నీవు మనస్సులో అనుకొంటివి గదా? నీవు పాతాళమునకు నరకములో ఒక మూలకు త్రోయబడితివే."** – యెషయా 14:12-15

గర్వము ఎంతటి పతనమునకు కారణమవుతుందో చూశారా! కొందరు మేము ఇతరుల కంటే భక్తిపరులము, పరిశుద్ధులము, నీతిమంతులము, మీరు మా దగ్గరకు రావద్దు అంటూ ఇతరులను తృణీకరిస్తూ తమ్మును తాము హెచ్చించుకుంటారు. అట్టివారు దేవుని కసహ్యులు. నీలో అలాంటి అతిశయముంటే వెంటనే తొలగించుకోవాలి.

**"వారు - మా దాపునకురావద్దు. ఎడముగా ఉండుము నీకంటె మేము పరిశుద్ధులమని చెప్పుదురు; వీరు నా నాసికారంధ్రములకు పొగవలెను దినమంతయు మండుచుండు అగ్నివలెను ఉన్నారు."**

– యెషయా 65:5

**"యెహోవా మహోన్నతుడైనను ఆయన దీనులను లక్ష్యపెట్టును. ఆయన దూరము నుండి గర్విష్ఠులను బాగుగా ఎరుగును."** – కీర్తన 138:6

దేవుడు గర్విష్ఠులను దూరమునుండే తెలిసికుంటాడు. ఆయనకు మరుగైనది ఏదీ ఉండదు. అందుకే గర్వము నీ హృదయమును ఏలనియ్యకు అది నీకు కీడు చేస్తుంది గాని మేలేమి చేయదు. యేసు ప్రభువు దేవుని కుమారుడైయుండి ఎంతగా తగ్గించుకున్నాడంటే శిష్యుల పాదములు కడిగి నడికట్టుతో తుడిచాడు. ఆయనే మనకు మంచి మాదిరియై యున్నాడు. అందుకే క్రీస్తు యేసుకు కలిగిన మనస్సు కలిగి ఆయనను పోలినడుచుకోవాలి.

కొందరు నాకు అన్నీ తెలుసు నన్ను మించినవాడు లేరని గర్విస్తారు. లోకములో అన్నీ తెలుసుకున్న వారెవరూ ఉండరేమో. ఎంతగా తెలిసికొన్నా తెలుసుకోవాల్సింది ఇంకా మిగిలేయుంటుంది. అన్నీ తెలుసు అనుకొనే వానికి ఏమీ తెలియదు అని పౌలు భక్తుడు అంటున్నారు. నేను జ్ఞానిని గదా అని నీవనుకోవద్దు. అలా అనుకుంటే త్రోవ తప్పుతావు. నీ స్వబుద్ధిని ఆధారము చేసికోకుండ దేవుని ఆశ్రయించి నీ మార్గము ఆయనకు అప్పగిస్తే ఆయన నీ త్రోవలు సరాళము చేసి శ్రేష్ఠమైన చక్కని దారిలో నిన్ను నడిపిస్తాడు. జ్ఞానము నిన్ను ఉప్పొంగజేస్తుంది; అక్కడ నీ పతనము ప్రారంభమవుతుంది.

**తన దృష్టికి జ్ఞానిననుకొనువానిని చూచితివా? వానిని గుణపరచుటకంటె మూర్ఖుని గుణపరచుట సుళువు."** – సామెత 26:12

**"హెచ్చు వాటియందు మనస్సుంచక తగ్గువాటియందు ఆసక్తులై యుండుడి. మీకు మీరే బుద్ధిమంతులమని అనుకొనవద్దు."** – రోమా 12:16

కొందరు అందరికంటే పైనుండాలని ఆశిస్తారు. స్వంతగా తమ్మును తాము హెచ్చించుకోవాలని ప్రయత్నిస్తుంటారు గాని పడిపోతారు. హెచ్చు దేవుని యొద్ద నుండే రావాలి.

**"దేవుడు తగిన సమయమందు మిమ్మును హెచ్చించునట్లు ఆయన బలిష్ఠమైన చేతిక్రింద దీనమనస్కులై యుండుడి."** – 1 పేతురు 5:6

నీలో పాపముంటే తొలగించుకొని, నీ మనస్సు మారి రూపాంతరము పొందినప్పుడు నీకు ఏ ఆశీర్వాదము కావాలన్నా దేవుడు తప్పక అనుగ్రహిస్తాడు.

**"ఐశ్వర్యమును, గొప్పతనమును నీవలన కలుగును, నీవు సమస్తమును ఏలువాడవు, బలమును పరాక్రమమును నీ దానములు, హెచ్చించువాడవును అందరికి బలము ఇచ్చువాడవును నీవే."**

– 1 దినవృ. 29:12

బల సౌందర్యములు, ఘనతా ప్రభావములు సకలైశ్వర్యములు ఆయన సన్నిధిలో ఉన్నవి. ఈ జ్ఞానము నీకుంటే నిన్ను నీవు హెచ్చించుకొనకుండా దేవునినే స్తుతిస్తావు. ఘనతా మహిమలు ఆయనకు చెల్లిస్తావు. దైవానుగ్రహము లేకుంటే ఏమీ పొందలేవు. ఏదీ సాధించలేవు. అందుకే నీ శక్తి సామర్థ్యములు తెలివితేటలే నిన్ను హెచ్చించి ఉన్నతముగా చేశాయని గర్వించకు. వాక్యమనే అద్దములో సరిచూసుకొని దేవుని కసహ్యమైన గర్వమనే పాపము తొలగించుకోవాలి.

**"శ్రేష్ఠమైన ప్రతి యీవియు సంపూర్ణమైన ప్రతి వరమును, పరసంబంధమైనదై జ్యోతిర్మయుడగు తండ్రియొద్దనుండి వచ్చును."** – యాకోబు 1:17


'క్రైస్తవనాడు' పేపర్లు మీరు మిస్సయ్యారా? అయితే ఈ క్రింది వెబ్‌సైట్ ను దర్శించండి.
www.christavanaadu.weebly.com

# తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును



➤ అతి చిన్న షార్క్ డ్వార్ఫ్ లాంటర్న్. దీని పొడవు ఏడు అంగుళాలు. అతి పెద్దది వేల్. దీని పొడవు... యాభై అడుగులు.



➤ గుండె నిమిషానికి 70-80 సార్లు కొట్టుకుంటుంది. ఈ లెక్కన రోజుకు సుమారు లక్షసార్లు లబ్‌డబ్ అంటుంది. మొత్తం మనిషి జీవితకాలంలో అది మూడు వందల కోట్ల సార్లు కొట్టుకుంటుందట!


➤ పిరమిడ్స్ అంటే ఠక్కున గర్తొచ్చేది ఈజిప్టు. కాని ఈజిప్టు కంటే కూడా సూడాన్‌లో ఎక్కువ (223) పిరమిడ్స్ ఉన్నాయి.



➤ మన శరీరంలో చర్మం అత్యంత పల్చగా ఉండే చోటు కనురెప్పలు. అంగుళంలో వెయ్యోవంతు మందం మాత్రమే ఉంటుంది. అత్యంత దళసరి చర్మం(అంగుళంలో ఐదో వంతు) ఉండే చోటు వీపు భాగం.

➤ ఈము పక్షులు వెనక్కి నడవలేవు.

➤ రష్‌మోర్ పర్వతాలపై అమెరికా అధ్యక్షుల ప్రతిమలను చెక్కడానికి పద్నాలుగు సంవత్సరాలు పట్టింది. 9,90,000 డాలర్లు ఖర్చయింది.



➤ ప్రపంచంలో రెండో పెద్ద రాజ్యాంగం అమెరికాలోని లూసియానా రాష్ట్రానిది.

➤ ఆవుల స్వేదగ్రంథులు వాటి ముక్కులో ఉంటాయి.

➤అక్టోపస్ కనుపాప దీర్ఘచతురస్రాకారంలో ఉంటుంది.

➤ మానవ శరీరంపై ఉండే సూక్ష్మజీవుల బరువు మనిషి బరువులో 0.01 శాతం ఉంటుంది.


➤ వెదురు మొక్కలు రోజుకు 36 అంగుళాల చొప్పున పెరుగుతాయి.

➤ జిరాఫీలకు స్వరతంత్రులు ఉండవు.

➤ ప్రపంచంలో ఎక్కువ మందికి తెలిసిన (పాపులర్) పండు టొమాటో. తర్వాతి స్థానం అరటిపండుది.

➤ ఒక కిలో తేనెను సేకరించడానికి పట్టులోని తేనెటీగలన్నీ కలిసి కనీసం నలభైలక్షల పువ్వుల మీద వాలతాయి. అందుకోసం అవి తిరిగేదూరం భూమి చుట్టు కొలతకు నాలుగు రెట్లు ఉంటుంది.





➤ కాంక్రీట్‌ను మొదటిసారి ఉపయోగించింది రోమన్లు.

# లేఖనములలో యెహోవా నామములు



బ్రదర్ ఎస్.ఆర్. తిరుగుళ్ల, చీపురుపల్లి

| క్ర.స. | పేరు | లేఖన భాగము | నామార్థము |
|---|---|---|---|
| 1. | యెహోవా యీరే | ఆది22:14 | దేవుడే చూచుకొనును(అనుగ్రహించును) |
| 2. | యెహోవా రొఫెకా | నిర్గమా15:26 | నిన్ను స్వస్థపరచు యెహోవా |
| 3. | యెహోవా నిస్సీ | ॥ 17:15 | యెహోవాయే నా ధ్వజము |
| 4. | యెహోవా ఎలోహెక | ॥ 20:2,5,7 | నీ దేవుడైన యెహోవా |
| 5. | యెహోవా మెవద్దిష్కేం | ॥ 31:13 | నిన్ను పవిత్రపరచు దేవుడు |
| 6. | యెహోవా షాలోమ్ | న్యాయాధి6:24 | యెహోవా సమాధాన కర్త |
| 7. | యెహోవా త్సెబహోత్ | 1సమూ1:3 | సైన్యములకధిపతియగు యెహోవా |
| 8. | యెహోవా హెలియెన్ | కీర్తనలు7:17 | సర్వో(మహో)న్నతుడైన దేవుడు |
| 9. | యెహోవా రోహి | ॥ 23:1 | యెహోవా నా కాపరి |
| 10. | యెహోవా హసీను | ॥ 95:6 | మన సృష్టికర్తయైన దేవుడు |
| 11. | యెహోవా ఎలోహీను | ॥ 99:5,8,9 | మన దేవుడైన యెహోవా |
| 12. | యెహోవా సిడ్కెను | యిర్మి23:6 | యెహోవాయే మనకునీతి |
| 13. | యెహోవా షమ్మా | యెహె48:35 | యెహోవా యుండు స్థలము |
| 14. | యెహోవా ఎలోహే | జకర్యా14:5 | నా దేవుడైన యెహోవా |

# ఆరాధన ఆదివారమేనా...?!

❑ నామకార్థపు ఆరాధనలు ❑ పారంపర్య ఆచార వ్యవహార సంబంధ ఆరాధనలు

❑ రోజులు,నెలలు, సంవత్సరాల పేరున ఆరాధనలు

❑ పండుగలు, పబ్బాలు అంటూ జరిపే ఆరాధనలు ఇకపైనైనా వీడండి

క్రైస్తవుల్లో ఆరాధన విషయంలో అనేక నమ్మకాలున్నాయి. ఒకరోజని ఒకరు, మరోరోజని మరొకరు. కాదు, ఇంకో రోజని కొందరు. ఇలా తర్జనభర్జనలెన్నో జరుగుతున్నాయి. ఆమాత్రం ఈ మాత్రం బైబిల్ పరిజ్ఞానంకలవారు ఈ విషయంలో గలిబిలికి లోనుకాకపోవచ్చు గాని విశ్వాసులు మాత్రం గలిబిలికి లోనౌతున్నారనుట నిర్వివాదం. తమ పేర్లకు ముందు రకరకాల బిరుదులతో ప్రసంగాలు చేస్తున్న ఘనులన్పించుకుంటున్న బోధకులెందరో తమ బోధలవల్ల ఈ విషయంలో మరింత గలిబిలి పరుస్తున్నారు. ఏదో ఓ రోజని నిర్ణయించుకొని, అందు ఓ నాలుగు గంటలు ఆరాధన అంటూ వెళ్లి అందు దేవుని వాక్యానికి అతి తక్కువ సమయం కేటాయిస్తున్న వారెందరో ఉన్నారు. ఇంతకు దేవున్ని ఏదో ఒక రోజు కొంత సమయం ఆరాధించుటకు వెళ్ళుట మంచిదా? లేక ప్రతిదినం అవకాశం దొరికినప్పుడల్లా వాక్యాన్ని ఎరుగుతూ.. అందుకు అనుకూలంగా జీవిస్తూ.. తమని ఎరిగినవారందర్ని ప్రభువు యొద్దకు నడిపించుటకు శక్తిలోపం లేకుండా ప్రయత్నించుట మంచిదా? ఇదే గదా మంచిది. దేవుడు మననుండి ఆశించే ఆరాధనంటే ఇదే గదా! ఇట్టి ఆరాధన క్రైస్తవులైనవారందరూ మరణ పర్యంతము చేయబద్ధులైయున్నారు. -బ్రదర్ వైకెయార్

# టివీల్లోనూ, బహిరంగ సభల్లోనూ బోధిస్తున్న వారికో మాట!

తప్పుడు బోధలు, ఇష్టానుసార బోధలతో క్రైస్తవులను గలిబిలి చేస్తున్నవారెవరిని విడిచిపెట్టం. బైబిల్లో వ్రాయబడిన వాటి ప్రకారం వారి బోధలను ఖండిస్తాం. నిజమేంటో తెలియజేస్తాం. టి.వి.ల్లో కనబడే అనేకమంది బోధించేవాటిని గ్రుడ్డిగా నమ్మే అమాయకులైనవారున్నారు. ఆ బోధల మాయలోపడి తమ కష్టార్జితాన్ని వారికిస్తున్నవారున్నారు. అవి అనేకచోట్ల బోధకులకు ఆస్తులుగా మారుతున్నాయేగాని ప్రభువు పరిచర్యకు ఉపయోగపడక దుర్వినియోగం అవుతున్న సంఘటనలు చూస్తున్నాం.. వింటున్నాం. ఈ జాడ్యం బహిరంగ సభల్లో బోధిస్తున్న అనేకుల్లోనూ కన్పడుతుంది. వారినీ విడిచిపెట్టం. తప్పుడు బోధలు నరకానికి మార్గాలని బైబిలు చెబుతుంది. ఆ నరకాగ్ని నుండి కొందరినైనా రక్షించాలన్న మా తాపత్రయమే ఇది. రాష్ట్రవ్యాప్తంగానున్న అనేకమంది వాక్యాసక్తిపరుల ఆవేదన కూడాను. – బ్రదర్ వై. కనకరాజు

# ఇంటికో డాక్టర్!

క్రైస్తవ సేవక, నాయకుల్లో ప్రతి ఇంట్లోను ఓ డాక్టరు! డాక్టరంటే వైద్యానికి సంబంధించిన డాక్టరనుకునేరు!! కాదు కాదు 'డాక్టరేట్' పట్టా పుచ్చుకున్నవారు. ప్రతి ఇంట్లోను ఓ డాక్టర్ ఉండుట ఇతరుల్లోనే గాక, మనలోను అనేకులో చర్చకు దారితీస్తుంది. 'డాక్టరేట్' పొందుట ఇంత సులువా అంటున్నారు. అవును సులువే మరి, వీధికొక బైబిల్ కాలేజీ లేక యూనివర్సిటి పుట్టుకొస్తే! 'డాక్టరేట్', రెవరెండ్, బిషప్ తదితర బిరుదులు పొందాలన్న పిచ్చి ఉన్నవాళ్ల దగ్గర అవి వీలున్నంత మట్టుకు దండుకుంటున్నాయి. వాటికి ఏ విలువా ఉండదు. అర్హతలు, సౌకర్యాలసలే ఉండవు. తమ పబ్బం గడుపుకోడానికి అవి వీధికొకటి పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తునే ఉన్నాయి. అర్హతల్లేని అవి ఇస్తున్న డాక్టరేట్లకు విలువే లేకున్నా, తమ పేర్లకు ముందర 'డా.' అన్న అక్షరాన్ని తగిలించుకోడానికి ప్రాధాన్యతనిస్తూ తెగ మురిసిపోతున్న వారిని అమాయకులనుకోవాలా? 'వెర్రి' వాళ్లనుకోవాలా? అన్న చర్చలు అధికంగానే ఉన్నాయి. 'లోకంలో' ఓ యూనివర్సిటీ 'డాక్టరేట్' ఇవ్వాలంటే అందుకెన్నో ప్రామాణికాలుంటాయి. 'లోకం' క్రైస్తవుల్ని అనుసరించాలి. అందుకు విరుద్ధంగా క్రైస్తవుల్లో అనేకులు ఇటువంటి పిచ్చిలో కొట్టుమిట్టాడుతూ లోకాన్ని అనుసరించుట కడుశోచనీయం. క్రైస్తవులంటే లోకానికి సేవకులు. పరలోక సంబంధ యాజకులు. లోకాన్ని తమ బోధలతో ప్రభావితం చేసి, క్రీస్తు మార్గాన్ని చూపి దాన్ని అనుసరింపజేసేవారు. లోకాతిశయాలకు వెంపర్లాడని వారు.

**అవునా? కాదా?**



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 410 / 1 / 2, Ambedkar Nagar, Arilova, Old dairy farm (Po), Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.